CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.

2వ పేజీలో...

అయోధ్యలో మరో

కీలక ఘట్టం

గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ట
శాస్త్రోక్తంగా జలాభిషేకాల నిర్వహణ

అయోధ్య, : ఈ నెల 22న జరగనున్న 'ప్రాణప్రతిష్ఠాపన' కార్యక్రమానికి ముందు కీలక ఘట్టం చోటుచేసుకుంది. సుమారు 550 ఏళ్ల తర్వాత అయోధ్య రామాలయం గర్భగుడిలో 'రామ్ లల్లా' విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద మంత్రోచ్చారణ, జై శ్రీరామ్ నినాదాల మధ్య గురువారం ఈ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. మైసూరుకు చెందిన శిల్పకళాకారుడు అరుజ్ యోగిరాజ్ చెక్కిన 51 ఇంచుల 'రామ్ లల్లా' విగ్రహాన్ని గర్భగుడిలో ఉంచారు. కాగా గురువారం వేకువ జామున విగ్రహాన్ని ఆలయంలోకి తీసుకొచ్చారు. ఓ ట్రక్కు ద్వారా తరలించి ఆ తర్వాత క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. కాగా శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన ఏడు రోజుల వైదిక ఆచారాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అలాగే ఆలయంలో ప్రతిష్ఠించే రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలోకి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని శ్రీరామ మందిర నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నృపేంద్ర మిశ్రా చెప్పారు.

2వ పేజీలో...

ఆలయాలను సందర్శించి పవిత్ర జలాల సేకరణ భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

నేడు తమిళనాడుకు ప్రధాని మోడీ

చెన్నై, :ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలయదర్శనం కొనసాగుతోంది. 22న అయోధ్య ప్రతిష్ఠాపనకు ముందే దేశంలోని ప్రముఖ ఆలయాలను సందర్శిస్తున్నారు. స్థానికంగా ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 19న శుక్రవారం చెన్నైకి రానున్నారు. ఇక్కడ మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ జరుగనున్న నేపథ్యంలో ఆయన దేశవ్యాప్తంగా సుప్రసిద్ధ ఆలయాలకు వెళ్లి ఆయా ప్రాంతాల్లోని నదులు, తీర్థాల నుంచి పవిత్ర జలాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 19న తేదీ సాయంత్రం 4.50 గంటలకు మోదీ బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో చెన్నైకి వస్తున్నారు. విమానాశ్రయం వద్ద గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, మంత్రులు, బీజేపీ రాష్ట్ర నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలకనున్నారు. ఆ తర్వాత విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో మెరీనా బీచ్ నేషనల్ బ్రిడ్జి సమీపంలోని అదయార్ ఐఎన్ఎస్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు

గర్వకారణం

అమెరికాకు నేరుగా విమానాలు నడపాలి
జ్యోతిరాదిత్యకు మంత్రి కోమటిరెడ్డి వినతి

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 'వింగ్స్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమవనున్న నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో పన్నే అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి యూఎస్‌ఏకు నేరుగా వారంలో కనీసం మూడుసార్లు విమానం నడపాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామన్నారు.

2వ పేజీలో...

శ్రీరామ జన్మభూమి పై స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, : రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముందుగా గురువారం శ్రీరామ జన్మభూమి ఆలయంపై స్మారక పోస్టల్ స్టాంప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. దీనితో పాటు రామాయణ చిత్రంతో కూడిన స్టాంపుల పుస్తకాన్ని కూడా ప్రధాని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. ఈ 48 పేజీల పుస్తకంలో 20 దేశాల స్టాంపులు ఉన్నాయి. రామాలయ పోస్టల్ స్టాంపు విడుదల అనంతరం ప్రధాని మోదీ ఓ వీడియో సందేశాన్ని కూడా విడుదల చేశారు. ప్రధాని మోదీ మొత్తం 6 తపాలా స్టాంపులను విడుదల చేశారు. వీటిలో రామాలయం, గణేశుడు, హనుమంతుడు, జటాయువు, శబరి మొదలైనవి ఉన్నాయి. ఈ 48 పేజీల పుస్తకంలో అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు సహా 20కి మించిన దేశాలు విడుదల చేసిన పోస్టల్ స్టాంపులు ఉన్నాయి.

రైతులకు కార్పొరేట్ తరహాలో

లాభాలు



2వ పేజీలో...

ఇదే తన స్వప్నమన్న సిఎం రేవంత్
దావోస్ సదస్సులో మాట్లాడిని సిఎం
టాటా గ్రూపుతో స్కిల్ సెంటర్లపై ఒప్పందం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'అపార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు. ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు.

2వ పేజీలో...

ఇళ్ల పథకంలో

వడ్డీరాయితీ జమ

రియంబర్స్‌మెంట్ కింద రూ.46.9 కోట్లు విడుదల
బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో జమచేసిన సిఎం జగన్

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈ దఫాలో 4.07 లక్షల మందికి వడ్డీ రియింబర్స్ కింద రూ. 46.9 కోట్లు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేశారు. ప్రతి అరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమం జరుగుతుంది. గతంలో సుమారు ఐదు లక్షలకు పైబడి అక్క చెల్లెమ్మలకు రూ.50 కోట్ల పైబడి ఇచ్చాం. రూ.35వేల రుణాలను పావలా వడ్డీకే ఇస్తున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా జరగని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు ఇచ్చాం.

ఆరు నెల్లో కాంగ్రెస్‌పై

ప్రజా తిరుగుబాటు

ఆదానీని దొంగ అంటూనే అలయ్ బలయ్
పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి
ఎమ్మెల్సీలకు కెటిఆర్ పిలుపు

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఎన్నికల ముందు అదానీ దొంగ అని విమర్శించిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక దావోస్ సాక్షిగా అదానీతో అలయ్-బలయ్ చేసుకున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ- అదానీ ఒకటేనని రాహుల్ అంటున్నారని.. మొన్న రేవంత్ కూడా అదానీ-మోదీ ఒకటేనని విమర్శించారని గుర్తు చేశారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం అదానీతో కలిసి ఎందుకు పనిచేస్తున్నారో చెప్పాలని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఏడాదిలో వరుసగా వివిధ ఎన్నికలు ఉన్నాయని.. వీటిని ఎదుర్కోవడం కోసం పార్టీ సంసిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం అయిన ఆయన.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రముఖ పోటీ ఉండే అవకాశం ఉందన్నారు.

2వ పేజీలో...

స్వామిగౌడ్, ప్రకాశ్ గౌడ్‌లతో

పొన్నం చర్చలు

కాంగ్రెస్‌లో చేరాలని కోరినట్లు సమాచారం
నేరుగా ఇంటికి వెళ్లి చర్చించినట్లు ప్రచారం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేరికలపై దృష్టి పెట్టింది. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ను పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ లో స్వామిగౌడ్ నివాసానికి వెళ్లారు. స్వామిగౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులతో చర్చించారని తెలుస్తోంది. పార్టీలో చేరిక అవశ్యంపై స్వామిగౌడ్ ఎలా స్పందించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు.

షర్మిల రాకతో కాంగ్రెస్‌లో

నూతనోత్తేజం

ఏకమవుతున్న కాంగ్రెస్ వాదులు
పార్టీ బలోపేతానికి కలసి రానున్న పరిస్థితులు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఎపి కాంగ్రెస్‌లో మళ్లీ కదలిక వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు సీనియర్లు రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు. చురుకుగా వ్యవహరించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో ప్రధానంగా అనాపు వైఎస్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న కెవిపి రామచంద్రారావు మరోమారు చురుకుగా వ్యవహరించే అవకాశం ఉంది. దీనినితోడు వైసిపిలో అసంతృప్త నేతలంతా షర్మిల వైపు చేరవచ్చు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇప్పటికే షర్మిలతో కలసి నడుస్తానని ప్రకటించారు. ఉండవల్లి అరుణ్ కుమార్, హర్షకుమార్, టి. సుబ్బరామిరెడ్డి వంటి ఉద్దండులు మరోమారు తెరపైకి వచ్చే అవకాశాలున్నాయి. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ వీఫ్‌గా బాధ్యతలు ఇచ్చింది. కుమారుడి పెళ్లి పనుల్లో కాస్త బిజీగా ఉన్న షర్మిల రెండు,మూడురోజుల్లో బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది.

2వ పేజీలో...

పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనూ చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది.టీపీసీసీ నాయకుడుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వామిగౌడ్.. టీఆర్ఎస్ తో తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టారు. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసన మండలికి ఎన్నికయ్యారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత శాసన మండలి తొలి చైర్మన్ గా అయనకు కీలక పదవి అప్పగించారు.గతేడాది ఏప్రిల్‌లో శాసనమండలి సభ్యుడిగా, మండలి చైర్మన్‌గా పదవీ కాల పరిమితి పూర్తి చేసుకున్న స్వామిగౌడ్ కొంతకాలంగా టీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో అంతగా కనిపించట్లేదు. గతంలో గవర్నర్ కోటాలో శాసనమండలికి నామినేట్ అయిన స్వామిగౌడ్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ స్థానం నుంచి టీఆర్ఎస్ టికెట్ ఆశించారు. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీకి ఆసక్తి చూపినా అవకాశం లభించలేదు. ఏదేని ముఖ్యమైన కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఆశించినా పార్టీ అధిష్ఠానం నుంచి స్పందన లేకపోవడంతో స్వామిగౌడ్ అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో 2020లో అయన టీఆర్ఎస్ ని వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు. అయితే అక్కడ కూడా అయన ఉండలేక తిరిగి టీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓటమి తర్వాత స్వామిగౌడ్ తన రాజకీయ భవిష్యత్ గురించి పునరాలోచించారు. పొన్నం ప్రభాకర్ ఆహ్వానంతో కాంగ్రెస్ లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.రేవంత్ రెడ్డితో స్వామిగౌడ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. గతంలో నర్సాయి పొవన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డిని పొగిడారు. 'బడుగు, బలహీన వర్గాలకు రేవంతేరెడ్డి బలమైన వెన్నుపూస, చేతికర్రగా మారారు. తెల్లబట్టల నేతలకు అమ్ముడుపోవద్దని అంటూ రేవంత్‌రెడ్డిపై ప్రశంసలు కురిపించారు. 'తెలంగాణ ఉద్యమంలో స్వామిగౌడ్ అన్న పాత్ర ఎవరూ కాదనలేనిది. సమైక్య పాలనలో ఆయనపై దాడిచేసిన అధికారులకు కీలక బాధ్యతలిచ్చారు. తెలంగాణ ఐదుగు, పేరుతో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాలను శుభ్రం చేయనున్నారు. శ్రీరంగం ఆలయంలో ఆయన ఉదయం 11 నుంచి 12.40 గంటలవరకు ఉంటారు. ఆ తర్వాత అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 2.10 గంటలకు రామేశ్వరానికి బయలుదేరి వెళతారు. రామేశ్వరం రామనాథస్వామివారి ఆలయానికి వెళ్ళి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అ తర్వాత ఆలయ పరిసరాలను శుద్ధం చేయనున్నారు. ఆ రోజు రాత్రి రామేశ్వరంలోని శ్రీరామకృష్ణ మఠంలో బస చేయనున్నారు. ఈ నెల 21 ఉదయం రామేశ్వరం అగ్నితీర్థం కదలిలో స్నానమాచరిస్తారు. మళ్లీ రామనాథస్వామిలో సేవలో పాల్గొంటారు. అక్కడ ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరువాత కారులో అరిచల్ మునై ప్రాంతానికి వెళతారు. ఉదయం 10.25 గంటలకు అక్కడి కోదండ రామాలయాన్ని సందర్శిస్తారు. ఆ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 11.25 గంటల వరకు అలయంలోనే గడుపుతారు. అటు పిమ్మట అయోధ్య రామాలయం కోసం సముద్రంలో తీర్థ జలాలను సేకరించనున్నారు. ఇలా అలయాలలో సేకరించిన పవిత్ర జలాల కలశాలతో ఆయన హెలికాప్టర్‌లో మదురై విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా చెన్నై, తిరుచ్చి, శ్రీరంగం, రామేశ్వరం తదితర ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు.

ఆరు నెల్లో కాంగ్రెస్‌పై ప్రజా తిరుగుబాటు

మొదటిపేజీ తరువాయి...

ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు బలంగా ఉన్నాయని నమ్మకం వెలిబుచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు విస్తృతంగా పనిచేయాలని కోరారు. జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమాలను మరింత యాక్టివేట్ చేస్తామన్నారు. త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ అధ్యర్యంలో ఎమ్మెల్సీలతో సమావేశం ఉంటుందని.. అందులోనే శాసన మండలి పార్టీ నేతను ఎన్నుకోవడం జరుగుతుందని అయన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం శాసనసభలో టీఆర్ఎస్ పార్టీ తరపున ఒత్తిడి కొనసాగిస్తామని కేటీఆర్ చేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌కు గుర్తు చేస్తామన్నారు. హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తే.. అసెంబ్లీలో ఉన్న బలమైన ప్రతిపక్షాలు శాసనసభ వేదికగా ప్రశ్నిస్తాయని హెచ్చరించారు. శాసనమండలి సభ్యులు పార్టీకి కళ్లు, చెవుల మాదిరిగా పని చేయాలని అన్నారు. శాసనమండలి సభ్యులు తమ నియోజక వర్గాల్లోని పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పోలిట్ బ్యూరో వరకు పునర్నిర్మించాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ భావిస్తున్నారని చెప్పారు. చురుకైన నాయకులు, కార్యకర్తల సేవలను పార్టీ ఉపయోగించుకుంటుందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేతలు హాజరయ్యారు.

నేడు తమిళనాడుకు ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి...

అక్కడి నుంచి కారులో నెహ్రూ స్టేడియానికి చేరుకుంటారు. అ స్టేడియంలో 'ఖేలో ఇండియా' పోటీలను అయన ప్రారంభించనున్నారు. చెన్నై, మదురై, తిరుచ్చి, కోయంబత్తూరు నగరాల్లో ఈ పోటీలు ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న విషయం తెలిసిందే. ఈ పోటీల్లో 18 ఏళ్లలోపు క్రీడాకారులు అరువేల మందికిపైగా పాల్గొంటున్నారు. ఈ క్రీడల ప్రారంభోత్సవాల్లో ప్రధానితోపాటు గవర్నర్‌రవి, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్, రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి తదితరులు పాల్గొంటారు. సాయంత్రం 7.30 గంటలకు ఈ వేదికలు పూర్తయ్యాక ప్రధాని మోదీ కారులో గిండిలోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. రాజ్‌భవన్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై, పార్టీ సీనియర్ నేతలతో అయన భేటీ అవుతారు. రాత్రి ప్రధాని మోదీ రాజ్‌భవన్‌లోనే బసచేస్తారు. మరుసటి రోజు శ్రీరంగానికి బయలుదేరి వెళతారు. రాజ్‌భవన్ నుంచి కారులో ఉదయం 9.25 గంటలకు మీనంబాక్కం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో తిరుచ్చికి చేరుకుంటారు. తిరుచ్చి నుంచి కారులో శ్రీరంగం ఆలయానికి చేరుకుంటారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అ ఆలయ పరిసరాల్లో 'స్వచ్ఛ్ తీర్థ్'

వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు గర్వకారణం

మొదటిపేజీ తరువాయి...

ఎయిర్ అంబులెన్స్‌లు ఎక్కువగా హైదరాబాద్‌కు వస్తున్నాయని, డ్రోన్ పైలెట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, అత్యవసరాలకు, శాంతిభద్రతల కోసం డ్రోన్ల వినియోగిస్తున్నామని, రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందని, ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలంగా ఉందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

గురువారం నుంచి హైద్రాబాద్ మహానగరంలో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' మొదలు అయ్యింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 తో పాటు అనేక విమానాలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈనెల 21వ తేదీ వరకు జరిగే ఈవెంట్‌లో దేశ విదేశాలకు చెందిన ఏరోస్పేస్స్ కనువిందు చేస్తాయి. ఈ ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

ఆయుధ పూజ కోసం పూలు, పండ్ల ధరలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి...

ప్రతి ఆక్కా చెల్లమ్మకు రూ.3 -20 లక్షల వరకూ జీత భత్యాలు ఇవ్వగలిగాం. ఈ అవకాశం దేవుడు నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. కేవలం పావలా వడ్డీకే రూ.35వేల చొప్పున రుణాలు ఇప్పిస్తున్నాం. ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సీఎం జగన్ తెలిపారు. 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతోపాటు ఇళ్లను మంజూరు చేశారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సిమెంటిగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్ధిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీని కూడా రీయింబర్స్‌మెంట్ చేయిస్తున్నారు. తొలి విడత లబ్ధిదారులకు వడ్డీని రీయింబర్స్‌మెంట్ చేశారు. సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మల పేరిట పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు చొప్పున ఇవ్వడమే కాకుండా, ఉచిలివితంగా ఇసుక సరఫరా ద్వారా రూ.15 వేలు, అందిస్తున్నారు. ఇలా మొత్తంగా ఒక్కో లబ్ధిదారుకు రూ.2.70 లక్షలు చొప్పున లబ్ధి చేకూరుస్తున్నారు. దీనికి అదనంగా మరో రూ.లక్షకు పైగా ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు పెడుతుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. బ్యాంకులు 9 నుంచి 11 శాతం వడ్డీవిూద రుణాలు ఇస్తున్నాయి. అయినా వారిపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఇలా సంవత్సరంలో రెండు పర్యాయాలు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం అందించనుంది.

రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు

మొదటిపేజీ తరువాయి...

రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండదవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడలీను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాల్లో విస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలపై చర్చించారు. ఈ రంగంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్‌లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి. ఇందులో 80 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. రాబోయే కొన్నేళ్లలో టీసీఎస్ మరింత వృద్ధి చెందనుంది. టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్, సికోర్స్కీ & జీఇ, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి పెట్టుబడులు పెట్టింది. సూత్రప్రాయంగా ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టు చేపడుతోంది. బాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు వైమానిక మధ్య అంతరాన్నితగ్గించే ట్రిబ్యునల్ కోర్సులు నిర్వహిస్తుంది. కొత్త కోర్సులకు పెట్టుబడులు పెడుతుంది. టాటా గ్రూప్ కు చెందిన ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్ ను ట్రాన్సిట్ హబ్ గా ఎంచుకోనుంది. హైదరాబాద్ నుంచి దొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచనుంది. తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో పెట్టుబడులు పెడుతున్న టాటా గ్రూప్ నకు తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు టీటీఎల్ భాగస్వామ్యం పంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని సీఎం టాటా గ్రూప్ ను స్వాగతించారు. మ గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహాత్మకమైన కేంద్రంగా ఉంటుంది, వీటినంత మేరకు గ్రూప్‌లో తమ గ్రూప్ వ్యాపారాలను రాష్ట్రంలో విస్తరిస్తామని టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. కొత్త ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో మరో కీలక ఘట్టం

మొదటిపేజీ తరువాయి...

రామ్ లల్లా విగ్రహాన్ని తీసుకురావడానికి ముందే అలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అయన తెలిపారు. గురువారం అలయంలో తీర్థ పూజ, జల యాత్ర, గంధాధివాస్ పంటి అనేక ఆచారాలు నిర్వహించారు. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టలో భాగంగా నాలుగో రోజున ఉదయం జొహధాధివస్, కేశారాధివస్, ఘృతాధివానం, సాయంత్రం ధాన్యాధివస్యుతి కార్యక్రమాలు జరుగుతాయి. శనివారం ఉదయం శర్కరాధివస్, ఫలాధివస్తాలు, సాయంత్రం పుష్పాధివాసం నిర్వహిస్తారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చివర రోజైన ఆదివారం సంప్రోక్షణకు ఒకరోజు ముందు ఉదయం మధ్యాధివాసుల క్రతువు, సాయంత్రం శయ్యాధివాసం జరుగుతాయి. ఇదిలావుంటే అయోధ్యలోని రామ మందిరం ప్రారంభోత్సవం కోసం యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పల్లె నుంచి పట్టణం వరకు అందరి దృష్టి రామాలయం ప్రారంభోత్సవం మీదనే ఉంది. పవిత్ర దినం జనవరి 22న మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామ మందిరం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లోని క్లాక్ టవర్‌పై లేజర్ లైట్ ద్వారా శ్రీరాముడి చిత్రాలను ప్రదర్శించారు. డెహ్రాడూన్‌లో రద్దీగా ఉండే రోడ్డు మార్గంలో క్లాక్ టవర్‌పై ప్రదర్శించిన శ్రీరాముడి చిత్రాల లేజర్ షో చూపరులను ఆకట్టుకుంది. శ్రీరాముడి చిత్రాలు మాత్రమే కాకుండా, శ్రీరాముడు సీతమ్మ తల్లితో ఉన్న చిత్రాలు, ఆంజనేయస్వామితో ఉన్న చిత్రాలను క్లాక్ టవర్‌పై ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన 47 సెకన్ల వీడియోను ఏఎన్ఐ తన సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లో పోస్ట్ చేయగా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

మొదటిపేజీ తరువాయి...

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందన్న నమ్మకాన్ని కలిగించడం కోసం షర్మిల ముందుగా అందరిని కలుసుకుని ముందుకు సాగే అవకాశం ఉంది. అందుకోసం ప్రజల్లో నమ్మకం కలిగించేలా పర్యటనలు చేసే అవకాశం కూడా ఉంది. గతంలో పాదయాత్రతో ప్రజల్లో కలిసిక తెచ్చిన చరిత్ర ఆమెది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. అంటే ఒక శాతం కన్నా తక్కువ. ఇప్పుడు షర్మిలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. ప్రభుత్వ వ్యతిరేకత, కాంగ్రెస్‌పై ప్రజల్లో అభిమానం వెనక్కి తెచ్చుకోవడం వైఎస్ కుమార్తెగా మళ్లీ పార్టీ బాధ్యతలు తీసుకోవడం వంటివన్నీ కలసి అరనున్నాయి. వైఎస్ అనుచరులు కూడా ఆమె వెంట నడిచే అవకాశాలు ఉన్నాయి. జగన్‌తో ఇమడలేని వారు ముందుగా షర్మిలను ఆసుసరిస్తారు. ఇలా అనేక అంశాల ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం ప్రయత్నించవచ్చు అ విషయం అంతా షర్మిల చేతుల్లోనే ఉంది. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జీరో పొజిషన్‌లో ఉంది. అ పార్టీ పోగొట్టుకోవడానికి ఏమీ లేదు. ఎంత వచ్చినా వచ్చినట్టే. కాంగ్రెస్ పార్టీని ఉపయోగించుకుని షర్మిల బలం పుంజుకుంటే అమె రాజకీయ జీవితం మలుపు తిరుగుతుంది. ఇప్పటికే తెలంగాణలో షర్మిల రాజకీయ పార్టీ పెట్టి ,సుదీర్ఘమైన పాదయాత్ర చేసి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పార్టీని నడిపినా నాన్ లోకల్ అన్న భావన ప్రజల్లో నాటుకు పోయింది. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి పోటీ నుంచి విరమించుకోవడం ద్వారా వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. అక్కడ పోటీ చేసి ఉన్నట్లయితే ఇప్పుడు ఏపీలో రాజకీయంగా ఎదిగే అవకాశం వచ్చివుండేద ఇకాదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల అమెకు నువర్ణావకాశం వచ్చినట్లే. రాజకీయంగా బలోపేతం అవ్వాలనుకుంటే.. షర్మిలకు కాంగ్రెస్ గొప్ప చాన్స్ ఇచ్చినట్లేనని భావిందాలి. ఏ రాజకీయ పార్టీకి అయినా ఓటు బ్యాంక్ అనేది ఉండాలి. అలా ఉంటేనే ఆ పార్టీ ఎన్నికల రేసులోకి వస్తుంది.కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ జగన్‌కు బదలా యింప జరిగింది. ఓ రకంగా ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టడం వల్ల అ ఓటుబ్యాంక్ ఎంతోకొంత కాంగ్రెస్‌కు చేరుతుంది. గట్టిగా ప్రయత్నిస్తే జగన్‌పై ఉన్న అసంతృప్తి కారణంగా మరింత జఖకాగలదు. సంప్రదాయ కాంగ్రెస్ వాదులు అందరూ ఇప్పుడు ఉన్నా లేకపోయినా ఇంతకాలం వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే లాభం లేదన్న భావనలో జగన్‌కు అండగా ఉంటూ వచ్చారు. జగన్ నాయకత్వంలో ఉన్న పార్టీలోనే చాలా మంది కాంగ్రెస్‌ను చూసుకుంటున్నారు. కాంగ్రెస్ కు మద్దతుగా ఉన్న వర్గాలన్నీ గుంపగుత్తగా వైఎస్ జగన్ కు మద్దతు పలకడమే దీనికి సంకేతం. ఇప్పుడు వైఎస్ మరో బిద్ద కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇస్తున్న కారణంగా వీరంతా మళ్లీ వెనక్కి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో వివిధ కారణాలతో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను మళ్లీ వెనక్కి తెచ్చుకోవడానికి షర్మిలకు అవకాశం వచ్చింది. అయితే ఇది అంత తేలికైన వ్యవహారం కాదు. పూర్తి స్థాయిలో షర్మిల నాయకత్వ సామర్థ్యం చూపిం.. కాంగ్రెస్సే మన పార్టీ అందర్నీ సమ్మించగలగాలి. విభజన హామీలకు గట్టి భరోసా ఇవ్వగలగాలి. తాను తలపడదలోయే ప్రత్యర్థుల్లో కుటుంబసభ్యులు ఉంటారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీతోనే ఆమె ఎక్కువ పోరాటం చేయాలి. ఎందుకంటే ఆ పార్టీ నుంచే ఓటు బ్యాంక్‌ను వెనక్కి రావాల్సి ఉంది. ఇందు కోసం షర్మిల కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి రావొచ్చని చెబుతున్నారు. అందులో మొదటిది తాను స్వయంగా కడప పార్లమెంట్ లేదా పులివెందుల అసెంబ్లీకి పోటీ చేయడం. ఎక్కడ పోటీ చేసినా ఖచ్చితంగా కుటుంబసభ్యుల మీదుగానే పోటీ చేయాల్సి ఉటుంది.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంచి దారి అవుతుంది. ఇప్పుడు షర్మిల జగన్మోహన్ రెడ్డి లేదా అవినాష్ రెడ్డిపై పోటీ చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఊపు తీసుకు వచ్చే అవకాశం ఉంది.

లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లు అనివి ఏటా ఓ ప్రహసనంగా మారుతున్నాయి. పంటలను సకాలంలో కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించే పక్కా ఏర్పాట్లు జరగడం లేదు. కేంద్రం ఈ-నామ్ ప్రవేశ పెట్టినా రైతుల కష్టాలు తీరడం లేదు. పంటలకు జాతీయస్థాయిలో ధరలు వస్తాయని, కొనుగోళ్లు జరుగుతాయని అంతా భావించారు. మోదీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరగడం లేదు.దీంతో ఏటా పంట ఉత్పత్తులు అమ్ముకోవడంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఏవైనా ఈ నామ్ కింద వ్యాపారులు తీసు కోవడం లేదు. మొన్నటికి మొన్న ఖమ్మంలో మిర్చి అమ్ముకోవడానికి రైతులు నానాయాతన పడ్డారు. ఏటా ఈ ప్రహసనం జరుగుతున్నా కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. మార్కెట్లలో కూడా పక్కాగా నిబంధనలు అమలు జరగడం లేదు. తెలంగాణలో గోదాముల సంఖ్య పెరిగి నా అందుకు తగ్గట్లుగా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు పెరగడం లేదు. ఈ పరిస్థితి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నదే కాదు..దేశ వ్యాప్తంగా ఇదే తీరుగా ఉంది. జిల్లాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఒక ప్రహసనంగా మారింది. అధికారులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి నెలకొన్న పరిస్థితులకు పొంతన ఉండటం లేదు. మిల్లర్లే నేరుగా కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రైతు భరోసాకేంద్రాలకు వచ్చిన రైతులను కూడా మిల్లర్ల వద్దకు పంపుతుండగా వారు తేమశాతంపై మరోసారి పరీక్ష చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ లక్ష్యం చాలా తక్కువగా ఉండటం వల్ల జిల్లాలో పండిన ధాన్యంలో దాదాపు 75 శాతం మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రబీ పంటలు సాగు పూర్తయిన తరువాత కుప్పలను నూర్పిడి చేసి విక్రయించుకునేలా సిద్ధం అవుతున్నారు. ప్రధానంగా మద్దతు ధరలు దకకడం లేదు. అలాగే తేమశాతం పేరుతో తరుగు దోపిడీ సాగుతోంది. దడవాయి కూడా తప్పడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి, ప్రభుత్వం ఆంక్షలు, రవాణా ఛార్జీలు,నిల్వ చేసుకునే అవకాశం లేని వారు పొలాల్లోనే విక్రయిస్తున్నారు. ప్రధానంగా వ్యాపారులు టీపిటి ధాన్యం కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధీయ్యం ధరలు కూడా భారీగా పెరగడంతో తెలంగాణ వ్యాపారులు జిల్లాకుపెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసింది. జిల్లాకు చెందిన మిల్లర్లు తేమశాతం నిబంధనతో ఆంక్షలుపెట్టడం వల్ల రైతులు ధాన్యం అరబెట్టుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. దీంతో రైతులు మిల్లర్లు, వ్యాపారులకు పొలాల్లోనే విక్రయించుకుంటున్నారు. దెల్టా ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసి రెండో పంట వేశారు. మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకోవాలన్న లక్ష్యంతో వరిని కోసి కుప్పలు వేసి రబీ సాగు వైపు మొగ్గుచూపారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ఆధిపత్యం తగ్గించాలని, ఆర్‌బీకే సిబ్బంది బాధ్యత తీసుకుని ఖచ్చితంగా కొనుగోలు చేస్తారని నిర్ధారణ అయిన తరువాతనే మిల్లర్ వద్దకు పంపాలని కోరారు. మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన పైర్లకు సంబంధించి రైతులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇకపోతే తెలంగాణలో పలు జిల్లాల్లో కంది రైతులకు వారు పండించిన కందులను మార్కెట్‌లో అమ్మడం ఇప్పుడు ఒక పరీక్షలా మారింది.మరోవైపు మద్దతు ధరలు పలకడం లేదు. మద్దతు ధర అందక ప్రైవేట్ వ్యాపారులకు కందులను తెగనమ్ముకుంటు న్నారు. మిర్చి, పత్తిరైతుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. మార్కెటింగ్ శాఖ అధికారులు పదేపదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పులు కానరావడం లేదు. మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న నిల్వలు అమ్ముకోలేక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. మిర్చి,పత్తి రైతులు కూడా ఇదే రకమైన ఆందోళనలో ఉన్నారు. ఓ వైపు ధరలు లేక మరోవైపు కొనుగోళ్లు సాగక ఆందోళనగా చూస్తున్నారు. సంక్రాంతి వేళ ఆనందంగా ఉండాల్సిన అన్నదాతలు కొనుగోళ్లు లేక మరికొన్నిచోట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడం తలకుమించిన భారం అవుతోంది. దీనికితోడు గన్నీబ్యాగుల కొరత వారిని వేధిస్తోంది. ఇకపోతే నిల్వ చేయడానికి సరిపడా గోదాంలు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. రైతులకు వ్యవసాయ మార్కెట్‌లో తిప్పలు తప్పడంలేదు. ఇప్పటికైనా ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. 'ఈ-నామ్' విధానం పటిష్టవరచి జాతీయ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాల్సి ఉంది. ఉన్నతాధి కారులు ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. మిరప, పసుపు పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనలో రైతులకు న్యాయం జరగడం లేదు. మొత్తంగా సమస్యలను వదిలి పాలకులు తమ సొంత విధానాలను రుద్దుతున్నారు. అలా కాకుండా క్షేత్రస్థాయి అవగాహనతో రైతు సంక్షేమకార్యక్రమాలు అమలుజరగాల్సిన అవసరం ఉంది.

దోర్ ప్రచారంలో రెండు కీలక పార్టీలు వ్యూహాత్మకంగా దంచి కొడుతున్నాయి. ఎన్నికలకు మరో మూడు నెలలు గడువు ఉండగానే.. ప్రచార పర్వాన్ని దాదాపు ప్రారంభించేశాయి. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షం టీడీపీ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భారీ ఎత్తున 'రా.. కదలిరా!' పేరుతో బహిరంగ సభలు పెడుతున్నారు. ఏ అవకాశం వచ్చినా.. అయన దూసుకుపోతున్నారు. తాజాగా.. 'ఏపీ వెలుగాలి-చీడు తొలగాలి' కార్యక్రమాన్ని ధోగిని పురస్కరించుకుని చేపట్టారు. ఇక, రా.. కదలిరా..! యాత్రలు వచ్చే రోజుల్లో మరింత ముమ్మరం కానున్నాయి.ప్రధాన ప్రతిపక్షం టీడీపీ 'జెట్ దోర్' ఎన్నికల ప్రచారాన్ని దాదాపు ప్రారంభించేసింది. తద్వారా ప్రజల్లో వైకన్యం తీసుకువచ్చి.. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపు గుర్రం ఎక్కించాలనేది పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇక, అధికార పార్టీ వైసీపీ విషయానికి వస్తే.. ఈ పార్టీ ఇంకా బహిరంగ సభల? ప్లాన్ చేయలేదు. ప్రస్తుతం టికెట్ల కేటాయింపు.. మార్పులు, చేర్పుల దిశగా వైసీపీ అధినేత, సీఎం వైసీ జగన్ అడుగులు వేస్తున్నారు. అయితే సమయం వృధా చేసుకోకూడదని భావించిన వైసీపీ ఇన్‌దోర్ చేయనున్నాయనేది ఛాయంగా కనిపిస్తోంది. దీంతో ఎన్నికలకు రెండు మాసాల ముందుగానే.. టీడీపీ-వైసీపీలు ప్రచారంలో దూకుడు పెంచాయన్నది స్పష్టమైంది. మరోవైపు టీడీపీ సోషల్ మీడియా పాటల రూపకల్పన, పథకాలు, మినీ మేనిఫెస్టోపై వీడియోల రూపకల్పనలో బిజీబిజీగా ఉన్నట్లు సమాచారం. ఒక అగ్రదర్శకుడు వీటికి ప్లాన్ చేస్తున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికలకు ముందు కూడా.. టాలీవుడ్ డైరెక్టర్ బోయపాటి శ్రీను టీడీపీకి ప్రచార వీడియోలు రూపొందించారు. ఇప్పుడు అయనతోపాటు మరో అగ్రదర్శకుడు కూడా తోడైనట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో మరికొద్ది రోజుల్లోనే టీడీపీ కూడా ఇన్‌దోర్ ప్రచారాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. మరోవైపు, అధికార పార్టీ వైసీపీ వచ్చే నెల రెండో వారం నుంచి బహిరంగ సభలకు ప్లాన్ చేస్తోంది. ఇతమిత్థంగా ఈ రెండు పార్టీల మధ్యే ప్రచార హోరు తీవ్రతరం కానుందని స్పష్టంగా తెలుస్తోంది. ఇక, బ్యానర్లు, ప్లెక్సీలు, ప్రధాన మీడియా ఛానళ్లలో ప్రచారం కూడా త్వరలోనే ప్రారంభించనున్నారు. దీంతో ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందే.. ఏపీలో ప్రచార వేడి పెరిగిపోవడం ఛాయంగా కనిపిస్తోంది.

అభిమానులు, జనసైనికుల లేఖలు

ఉద్వేగభరితం అయిన పవన్ కళ్యాణ్

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: అభిమానులు, జనసైనికులు రాసిన కొన్ని లేఖలు తన మనసును కదిలించాయంటూ ట్విట్టర్ ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. వారు తనకు పంపిన లేఖలను పోస్ట్ చేస్తూ.. ఊహించని ఓటమి ఎదురైనా తన వెంట నడుస్తూ అండగా ఉన్నారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఉదయం ఐరాండ్‌లో ఉన్న ఒక తెలుగు కార్మికుడి లేఖపై ట్వీట్ చేసిన పవన్ కళ్యాణ్, తాజాగా మరో లేఖ ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఐరాండ్ కార్మికుడి లేఖకు స్పందిస్తూ.. 'ఐరాండ్ దేశంలో 'ఓడ కకాసే' గా పనిచేస్తున్న నా ప్రియమైన జనసైనికుడికి.. నీ ఉత్తరం అందింది, చదివిన వెంటనే, గొంతు దుఃఖంతో పూడుకుపోయింది.. కన్నీరు తెప్పించావు.. కార్మ్యోన్నుఖుడిని చేశావు' అంటూ బదులిచ్చారు. మరో లేఖకు స్పందిస్తూ.. 'ఈ లేఖ 2019 ఎన్నికలలో నా ఓటమి తర్వాత వ్రాయబడింది. కష్ట సమయాల్లో నాకు నిబద్ధత కలిగిన జనసైనికుల మద్దతు లభించినందుకు

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి రంగనాయక సాగర్ లోకి నీటి విడుదలతో మంత్రి ఉత్తమ్ కుమార్ కు రైతుల పక్షాన ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ అనంతగిరి రిజర్వాయర్ నుండి పంటకు రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు లేక అందోళన లో ఉన్నరైతుల పడుతున్న బాధను చూసి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి స్వయంగా వినతి పత్రం అందించనని అందుకు అనుగుణంగా గురువారం అదికారులు రిజర్వాయర్ నుండి 3 రోజుల పాటు రంగనాయక సాగర్ లోకి నీటిని పంపింగ్ చేస్తాన్నారని దీనితో యాసంగి పంటకు తుదలో కాలువల ద్వారా నీళ్ళు అందనున్నాయన్నారు.అప్పుడైన ఇప్పుడైన పదవి ఉన్న లేకున్నా ప్రభుత్వంలో ఉన్న లేక పోయిన ప్రజలకు ఏ కష్టం వచ్చింది అంటే ప్రజల పక్షాన ఒక మెట్టు దిగుతానిఅయన అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇద్దరే నిమినేషన్లు ఏకగ్రీవం అయ్యే ఛాన్స్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. రెండు స్థానాల కోసం ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులనుంచి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఇక, ఎవరూ నామినేషన్ల వేయకపోవడంతో బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. నామినేషన్ దాఖలుకు గురువారం ఆఖరి రోజు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా.. ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు. దీంతో, వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. మరోవైపు.. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కొనసాగనుంది. ఈనెల 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంది. అదే రోజున మధ్యాహ్నం మూడు గంటలకు అభ్యర్థుల ఎన్నికపై ప్రకటన వెలువడనుంది.

విమానయాన రంగంలో ఎన్నో అవకాశాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలో దేశం ముందుకు దూసుకుని పోతున్నదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. విండ్స్ ఇండియా 2024 కార్యక్రమంతో ప్రపంచస్థాయిలో దేశ పౌరవిమానయాన ఘనత చాలి చెప్పాచ్చని ఆయన అన్నారు.గురువారం దేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో ఫిక్కీ అధ్వర్యంలో నిర్వహించే... విండ్స్ ఇండియా 2024, గ్లోబల్ ఏవియేషన్ సమ్మిట్ ను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..విమానయాన రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని... అత్మనిర్భర్ భారత్ కార్యక్రమం పౌర విమానయాన రంగానికి ఎంతో తోడ్పాటునందిస్తోందన్నారు. గత ఏడాది 15.2కోట్ల మంది ప్రయాణికులు విమానాల్లో ప్రయాణించారని తెలిపారు. 2030 కల్లా 30కోట్ల మందిని విమానయానాన్నికి దగ్గర చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలో అత్యధిక ఎయిర్ క్రాఫ్ట్ లను భారత్ కొనుగోలు చేస్తోందని.. మన దగ్గర 57 ఫ్లయింగ్ ట్రెడ్ అర్హనైజేషన్ లు ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 10వేల మంది మహిళలకు డ్రోన్లపై శిక్షణ ఇస్తామని సింధియా చెప్పారు. డ్రోన్లకు 80శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. బోయింగ్, ఎయిర్ బస్ నుంచి ప్రపంచస్థాయి విమానాలను వలు సంస్థలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. అంతర్జాతీయ విమానాల ప్రదర్శనకు హైదరాబాద్ మరోసారి వేదికైంది. ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన ప్రదర్శన కార్యక్రమం విండ్స్ ఇండియా 2024 దేగంపేట విమానాశ్రయంలో గురువారం ప్రారంభమైంది. మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ , ఇండియన్ ఇండస్ట్రీ అధ్వర్యంలో విండ్స్ ఇండియా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పీకే సింగ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఏవియేషన్ పరిశ్రమలో అత్యుత్తమమైనవి తమ విమాత్ర విమానయాన సాంకేతికత, విమాన యంత్రాలను ప్రదర్శిస్తాయి. దీని థీమ్ 'అమృత్ కాల్‌లో భారతదేశాన్ని ప్రపంచానికి అనుసంధానించడమని.. ఇది భారత పౌర విమానయానానికి వేదిక అంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గత రెండేళ్లలో ప్రయాణికుల సంఖ్య 260 మిలియన్‌లు పెరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విండ్స్ ఇండియా కార్యక్రమానికి అతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందంటూ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హైదరాబాద్ నుంచి

30కోట్ల మందిని విమానయానాన్నికి చేరువ చేసే లక్ష్యం
విండ్స్ ఇండియాతో దేశ పౌరవిమానయాన ఘనత
కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి

అమెరికాకు నేరుగా వారంలో మూడు సార్లు విమాన సౌకర్యం కల్పించాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామని తెలిపారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విండ్స్ ఇండియా కార్యకమానికి అతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందంటూ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హైదరాబాద్ నుంచి అమెరికాకు నేరుగా వారంలో మూడు సార్లు విమాన సౌకర్యం కల్పించాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామని తెలిపారు.హైదరాబాద్ మహానగరంలో నాలుగురోజుల పాటు ఇంటర్నేషనల్ విండ్స్ ఇండియా ఎయిర్ షో జరగనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 విమానంతో పాటు అనేక విమానాల ప్రదర్శన జరగనుంది. ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరుకానుండగా.. దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అన్ని రకాల విమానాలు విండ్స్ ఇండియా ప్రదర్శనలో పాల్గొనసున్నాయి. భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం ఈనెల 18 నుంచి 21 వరకు విన్యాసాలు నిర్వహిస్తుంది. 18న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15 నుంచి 5, 19న ఉదయం 11 నుంచి 12 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15-5 వరకు విన్యాసాలు ఉంటాయి. 20, 21న తేదీల్లో సందర్శకులను అనుమతిస్తారు. దీని టికెట్ రూ.750గా నిర్ణయించారు. 'బుక్‌మైషో' యాప్ ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. మూడేళ్లలోపు పిల్లలకు ఉచితం.

ఏ దేశానికైనా పల్లెలే పట్టుగొమ్మలు. పల్లెలు పచ్చగా ఉంటేనే దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. ఈ సంగతి గమనించిన టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి విశేష కృషి చేసింది. దీని కారణంగా తెలంగాణ గ్రామీణ, ఆర్థిక జీవనానికి జవసత్వాలు వచ్చాయి. సంపద ఒక్కరి దగ్గరే పోగు కాకుండా ప్రజలందరి చేతుల్లోకి వెళ్లింది. రైతు జీవనభద్రతే ఆతి ఆహారభద్రత అని గుర్తెరిగిన పాలకుడు కేసీఆర్. పాలకుల నిర్లక్ష్యంతో సేద్యం సంక్షోభంలో చిక్కుకుపోయింది. రైతు ప్రయోజనాలను, సేద్య ప్రగతిని, గ్రామీణాభివృద్ధిని వేర్వేరుగా పరిగణించినంత కాలం దేశ ప్రగతి ఎండమావి అని గ్రహించిన కేసీఆర్, రైతు స్వావలంబన కోసం కృషిచేశారు. ఈ కృషి ఫలితంగా భూమి ఉత్పత్తి పనరుగా, భూమే ఆదాయ మార్గంగా నేటి తెలంగాణ పల్లెలు పచ్చని పంటలతో అలరారుతున్నాయి. రాష్ట్రంలోని 58 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నది. సాగు నీరు, రైతుబంధు, రైతుబీమా, పంట కొనుగోళ్లు, ఉచిత కరెంటుతో కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచింది. అంతర్జాతీయ వ్యవసాయ వేదికలపై తెలంగాణ పథకాలు, ప్రగతిపై చర్చ జరుగుతున్నది. ఐరాస సంస్థ ఎఫ్ఏవో (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) గుర్తించిన ప్రపంచ 20 ఉత్తమ పథకాల్లో రైతుబంధు, రైతుబీమా నిలవడం రాష్ట్రానికి గర్వకారణం. అమెరికాలో ఓ అంతర్జాతీయ వేదికపై తెలంగాణ వ్యవసాయ విజయాల గురించి చెప్పమని ఆహ్వానించడం రాష్ట్ర ఖ్యాతిని చాలింది. పత్తిని ప్రోత్సహించడం మూలంగా రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు 400కు పెరిగాయి. వరి ఉత్పత్తి పెరగడంతో వేల సంఖ్యలో రైస్ మిల్లులు ఏర్పడ్డాయి. పంటల మార్పిడిలో తెలంగాణ రైతాంగం ముందున్నది.

గతంలో 30 వేల ఎకరాలున్న ఆయిల్‌పామ్ విస్తీర్ణం అతి త్వరలో 2 లక్షల ఎకరాలకు చేరుకోనున్నది. ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 1.91 కోట్ల గొర్రెలున్నాయి. ఈ పథకంతో గొర్రెల సంఖ్య 48.51 శాతం పెరిగింది. 10.04 లక్షల టన్నుల మాంసం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ 5వ స్థానంలో నిలిచింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీతో రాష్ట్రంలో నీటి విష్ణపం అవిచ్ఛిన్నమైంది. చేపల ఉత్పత్తి 2.68 లక్షల టన్నుల నుంచి 3.90 లక్షల టన్నులకు పెరిగింది. చేపల ఉత్పత్తి విలువ రూ.2,637 కోట్ల నుంచి రూ.5,960 కోట్లకు పెరిగింది. అయిల్‌పాం సాగు ఎల్లో విష్ణవానికి దారితీసింది. మొత్తం 20 లక్షల ఎకరాల్లో అయిల్‌పామ్ సాగు కోసం ప్రణాళిక రూపొందించింది. ఇప్పటివరకు 1.94 లక్షల ఎకరాల్లో అయిల్‌పాం సాగవుతున్నది. ఇలా పలురకాల వ్యవసాయ పథకాలకు రూ.4.5 లక్షల కోట్లు ఖర్చు చేసింది ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వమే.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగు నీరందించింది. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణలో 6 జిల్లాల్లోని మరో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందనున్నది. ఇవీ? తెలంగాణ రాష్ట్ర అవిర్భావం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పట్టుదల రాష్ట్ర వ్యవసాయరంగ దవదిశను మార్చేసింది. రైతుల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు వచ్చాయి. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును, రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఇలాగే అభివృద్ధి దిశగా పయనింపజేస్తుందా, మళ్లీ మొదటికే తెస్తుందా అంటే కాలమే సమాధానం చెప్పాలి. ఏదేమైనా రైతాంగ సంబరంగా ఉంటేనే యావత్ రాష్ట్ర సుభిక్షంగా వర్ధిల్లుతుందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరువరాదు.

అన్నీ డిజిటలైజేషన్ అయిపోయాయి. మేకిన్ ఇండియాలో భాగంగా ప్రధాని మోదీ డిజిటలైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తరుణంలోనే పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఉత్పత్తి రంగంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ఇలాంటి తరుణంలో పరిశ్రమలకు ప్రభుత్వం తరఫున నమ్మకం కలిగించేందుకు కృషి చేస్తున్నమన్నారు. అందులో భాగంగానే నిరంతరం నాణ్యమైన విద్యుత్ ను పరిశ్రమలకు ఇచ్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వనరులను ఉపయోగించుకుని పారిశ్రామిక రంగాన్ని ఎలా పునర్నిర్మించాలో వివరించారు. విశ్వసనీయత అనే దానికి విలువను పెంచడం వల్ల పారిశ్రామిక విష్ణవాన్ని సాధించవచ్చన్నారు. దీంతో పాటు ఫ్లెక్సిబిలిటీని కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. పని గంటలు, ఉత్పత్తి, నాణ్యత ఇలా అన్ని రకాలుగా వెసులుబాటు కల్పించడం వల్ల మరింత పురోగతి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నమ్మకాన్ని, వెసులుబాటును కల్పించడం వల్ల పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమని తన ట్విట్టర్ ఖాతాలో రాసుకొచ్చారు.

అన్న అటు... చెల్లి ఇటు.. మరి అమ్మ ఎటూ

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ఏపీ కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల కొత్త అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఏపీలో అయన సోదరుడు జగన్ మోహన్ రెడ్డి సొంత పార్టీ వైఎస్ఆర్‌సీపీ ద్వారా ముఖ్యమంత్రిగా ఉన్నారు. పార్టీ కోసం షర్మిల పాదయాత్ర సహా చాలా కష్టపడ్డారు. అయితే కారణాలేంటో తెలియదు కానీ చెల్లి షర్మిలను జగన్ దూరం పెట్టడంతో అమె తన రాజకీయ లక్ష్యాలను అందుకోవడానికి తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. కానీ అక్కడి రాజకీయ పరిస్థితుల్ని చూసిన తర్వాత మనసు మార్చుకుని ఏపీకి వచ్చేశారు. తండ్రి వైఎస్ జీవితాంతం ఉన్న కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులయ్యారు. అంటే అన్నతో చెల్లి పోటీ పడదోతున్నారు. మరి వీరద్దరిలో తల్లి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉండదోతోంది ?షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు విజయమ్మ పూర్తి మద్దతుగా నిలిచారు. పిల్లలిద్దరూ చెరో రాష్ట్రంలో రాజకీయం చేయాలని దేవుడు రాసి పెట్టారని చెప్పుకున్నారు. తెలంగాణలో వైఎస్ఆర్‌సీపీ పోటీ చేయడం లేదు కాబట్టి అన్నా చెల్లెళ్ల మధ్య సవాల్ జరిగే అవకాశం కనిపించ లేదు.అందుకే విజయమ్మకు కూడా ఇద్దరి మధ్య ఎవరో తేల్చుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. షర్మిల తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేశారు. షర్మిల నేరుగా తన అన్నతో ఢీకొనడానికి ఇష్టం లేకే తెలంగాణలో పార్టీ పెట్టారని గతంలో ప్రచారం జరిగిదం?. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీలో తాను స్థాపించిన పార్టీని విలీనం చేసేసి ఏపీలో తప అన్నను గద్దెగా ఢీకొనాలనే ృధ్రసంకల్పంతో షర్మిల రెడీ అయ్యారు. రాజకీయాల్లోకి వచ్చాక ఐదుమన్ను సోబే వెదుక్కోవాలి. లేకపోతే కష్టం.ఈ సూత్రం తెలియకుండా షర్మిలరాజకీయం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అమె ప్రభావం దాదాపుగా లేదని ఇక ఏటూ తేల్చుకోవాలనుకుంటున్నారు కాబట్టి మొహమాటాలు వదిలేయాలని అనుకున్నారని చెబుతున్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల పంద శాతం పార్టీ కోసం పని చేసే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో పిల్లల్లో విజయమ్మ సాఫ్ట్ వేవరికి అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు విజయమ్మ కూతురు వైపే మొగ్గు చూపారు. కూతురుకు అండగా నిలవడమే ప్రాధాన్యతాంశంగా తీసుకున్నారు. వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా రాజీనామా చేసినప్పుడు అదే చెప్పారు. ఇద్దరు బిద్దలు రెండు రాష్ట్రాల్లో రాజకీయం చేస్తారని చెప్పారు. కానీ ఇప్పుడు ఒకరిపైకి ఒకరు రాజకీయం చేసే పరిస్థితులు వచ్చాయి. షర్మల ఏపీకి వచ్చేయాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత షర్మిలను కట్టడి చేయాలని విజయమ్మపై జగన్ ఒత్తిడి తెచ్చారన్న ప్రచారం జరిగింది. తన ఇద్దరు పిల్లలు తనకు రెండు కళ్లని విజయమ్మ చెబుతూ వస్తున్నారు. అప్పుడు అమె రెండు కళ్లల్లో ఏదోక కంటికే ప్రాధాన్యం ఇష్తక తప్పదన్న వాదన వినిపిస్తోంది. షర్మిల వైపే విజయమ్మ నిలబడితే జగనుకు నైతికంగా భారీ దెబ్బ తగిలినట్లే భావిస్తారు. ఇప్పటికే తల్లి.. చెల్లిలను పట్టించుకోవడం లేదనే విమర్శలను జగన్ ఎదుర్కొంటున్నారు. ఇక షర్మిల నేరుగా ఏపీ రాజకీయ రంగంలోకి దూకారు కాబట్టి నేరుగా జగన్నునే విమర్శించే పరిస్థితి వస్తుందిమద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మల పట్టే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే అమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇది సీఎం జగనీకు ఇబ్బందే..

జోరుగా వరినాట్లు

వికారాబాద్ జిల్లాలో వరి సాగుకే రైతుల మొగ్గు

యాసంగిలో 72,618 ఎకరాల్లో వరి పంట వేసే అవకాశం

బొంరాస్‌పేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: జిల్లాలో యాసంగి సాగు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అయా వంటల సాగు ఇప్పటికే పూర్తికాగా ప్రస్తుతం వరినాట్లు జోరందుకున్నాయి. వికారాబాద్ జిల్లాలో గత యాసంగిలో 90,495 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేయగా, ఈసారి 72,618 ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈసారి అశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో సాగునీటి కొరత ఏర్పడింది. దీంతో రైతులు గతసారి కంటే కొంత విస్తీర్ణాన్ని తగ్గించుకొని వరిసాగు చేస్తున్నారు. దోమ మండలంలో అత్యధికంగా 12,780 ఎకరాల్లో వరిసాగయ్యే అవకాశం ఉందగా.. ఆ తరువాత బొంరాస్‌పేట మండలంలో 12 వేల ఎకరాల్లో సాగవుతున్నది. వరి పంటకు ప్రభుత్వం మార్కెటింగ్ శాఖర్యం సులభతరం చేసింది. గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఏటా వరి సాగుకు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో లఖ్నాపూర్, జుంటుపల్లి ప్రాజెక్టుల కింద కొంత మేర వరి పంటను సాగు చేస్తారు. వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతుండడంతో మహిళా కూలీలకు చేతినిండా పని దొరుకుతున్నది. ఎకరా పొలంలో నాటు వేసేందుకు రూ.5 వేల వరకు కూలీ తీసుకుంటున్నారు. మహిళా కూలీలతో పాటు ట్రాక్టర్ల యజమానులకు కూడా కరిగెట పనులు దొరుకుతున్నాయి.

14 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు..: యాసంగి వ్యవసాయ పనులకు అవసరమయ్యే ఎరువులు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయి. యాసంగి సీజన్‌లో జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ప్రస్తుతం 14 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారులు తెలిపారు. మిగతా ఎరువులు ఎప్పటికప్పుడూ వస్తూనే ఉంటాయని, ఎరువులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు.

25న భీమిలిలో జగన్ శంఖారావం

ఎన్నికల ముందు పార్టీలు మారడం సహజం

మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు అటువారు ఇటు..ఇటు వారు అటు వెళ్లడం మామూలేనని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇందులో ఆశ్చర్యమేమీ లేదన్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. జంప్ జిలానీలు ఎక్కువ అయ్యారు. ముఖ్యంగా.. వైసీపీ నేతలు టీడీపీ, జనసేన పార్టీలలోకి చేరుతున్నారు.

ఈ విషయంపై మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాజకీయాల్లో మార్పులు, చేర్పులు సహజమేనని అన్నారు. ఎవరైనా, ఎప్పుడైనా, ఏ పార్టీలో అయినా చేరొచ్చని చెప్పారు. ఈ అంశంపై పెద్దగా మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు. త్వరలోనే ఎన్నికలు రానున్న నేపథ్యంలో.. ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న విషయంపై తాము నిర్వహించిన సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. క్రీయాశీలక కార్యకర్తలతో సీఎం జగన్ మోహన్ రెడ్డి నేరుగా మాట్లాడనున్నారని పేర్కొన్నారు. నెల 25వ తేదీన భీమిలిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు సుమారు మూడు లక్షల మంది హాజరుకానున్నారని మంత్రి బొత్స తెలిపారు. దశాబ్దాలు, మధ్యవర్తులు లేకుండా పరిపాలన చేస్తున్నామని, విశాఖ కేంద్రంగా రాజధాని వస్తుందని స్పష్టం చేశారు. తమ కుటుంబ సభ్యులు 2004, 2009లోనే పోటీ చేశారని.. ఇప్పుడే కొత్తగా ఎన్నికల బరిలోకి దిగడం లేదని చెప్పారు. వైఎస్ఆర్, జగన్ పాలనలోనే విశాఖలో ప్రాజెక్టులు వచ్చాయన్నారు. టీడీపీ నాయకులు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రని అభివృద్ధి చేయడమే తమ సంకల్పమన్నారు. అయితే.. ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపణలు చేశారు. ఇదే సమయంలో.. పిల్లలు, తల్లిదండ్రుల కోరిక మేరకే ఈనెల 21వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు పెంచామన్నారు.

హైదరాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

మరింత కఠినంగా రూల్స్ అమలు

అడ్డదిడ్డంగా పార్క్ చేస్తే అంతే సంగతలు

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, జనవరి 18:: నగర ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే క్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్స్ అమలు చేస్తున్నారు. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కఠిన నిబంధనలు తీసుకొస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాల్స్, థియేటర్స్, వ్యాపార భవనాల వద్ద రోడ్ పై పార్క్ చేస్తున్న వాహనాలకు నోటీసులు ఇస్తామని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ, డీవీ శ్రీనివాస్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పాదచారులు ఫుట్ పాత్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను వినియోగించుకోవాలని సూచించారు. ఆల్ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని సూచించారు. రాంగ్ రూట్ లో వాహనం నడిపి యాక్సిడెంట్ చేస్తే 304 పార్ట్2 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫుట్ పాత్ ఆక్రమిస్తున్న వ్యాపారుల మీద చర్యలు తీసుకుంటున్నామన్నారు.సైబరాబాద్ పరిధిలో 55 పేకిన్ సిగ్నల్స్ ఉన్నాయని తెలిపారు. భారీ వాహనాలు దీసీఎం, ట్రావెల్ ట్యాంకర్స్, ఆర్‌టీసీ, జేసీబీ,ట్రాక్టర్ పంటి వాహనాలకు ఉదయం 7:30గంటల నుంచి 11.30 వరకు, సాయంత్రం 4గంటల నుంచి 10గంటల 30 నిముషాల వరకు అనుమతి లేదని చెప్పారు దీసీపీ శ్రీనివాస్. కస్టమ్స్ట్..ఫనాలు కుల్చివేసేవాహనాలకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:30 వరకు అనుమతి లేదన్నారు. నిషేధిత సమయాల్లో భారీ వాహనాలు రోడ్లపై తిరిగితే మోటార్ వాహనాల యాక్ట్ లో సెక్షన్ ల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మణిపూర్‌లో ఆగని హింస

మొదటిపేజీ తరువాయి...

తౌబాల్ ఖంగాబోక్ ప్రాంతంలోని 3వ ఇండియన్ బెటాలియన్ కాంప్లెక్స్ లక్ష్యంగా తెరుగుబాటు దారులు కాల్పులకు తెగపడ్డారు. దీంతో భద్రతా బలగాలు వారిని తిప్పికొట్టే క్రమంలో ముగ్గురు జవాన్లు గౌరవ్ కుమార్, సోద్రామ్ సింగ్, రామ్‌జీలకు గాయాలుకాగా వారిని ఇంఫాల్‌లోని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆ ప్రాంతంలో కర్ఫ్యూ విధించారు. భద్రతా సిబ్బందిని, మందుగుండు సామగ్రిని మోరేకు తరలించడానికి హెలికాప్టర్ కావాలని మణిపూర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అంతకుముందు జరిగిన కాల్పుల్లో ఇద్దరు పోలీసు కమాండోలు మరణించారు. ఈ క్రమంలోనే సీఎం బీరేన్ సింగ్ కేబినెట్ మిాటింగ్ ఏర్పాటు చేశారు. కాగా, గతేడాది మేలో మైతీ, కుకీ తెగల మధ్య జాతి హింస ప్రారంభమైంది. అప్పటి నుంచి సుమారు 200 మంది మృతి చెందగా, 50,000 మంది నిరాశ్రయులైనట్లు తెలుస్తోంది.

ప్రాచ్యలంతో నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులపై హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్ అండ్ బీ అతిథి గృహం, అలయం అన్నీ ఒకే సర్వే నెంబర్‌లో ఉన్నాయని వెంకట రమణారెడ్డి వివరించారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన తనపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గుడిని అనుకునే అలయ అవసరాల కోసం కాంప్లెక్స్ కట్టామన్నారు. అది అలయం అస్తి తప్ప తన సొంత అస్తి కాదని అన్నారు. 'కేసు నమోదు చేస్తారు.. జైలుకు పంపుతారేమో వెళ్తాను' అని వ్యాఖ్యానించారు. వెంకటరమణా రెడ్డి.

1540 మే 9న జన్మించారు. అతను ఉదయ్ సింగ్ ఎ, జైవంతా బాయి దంపతులకు జన్మించాడు. అతని తమ్ముళ్ళు శక్తి సింగ్, విక్రమ్ సింగ్, జగ్మల్ సింగ్. ప్రతాప్‌కు చాంద్ కన్వర్, మాన్ కన్వర్ ఇద్దరు సవతి సోదరీమణులు కూడా ఉన్నారు. అతను బిజోలియాకు చెందిన అజాజ్జే పున్వార్‌ను వివాహం చేసుకున్నాడు.1572 లో ఉదయ్ సింగ్ మరణం తరువాత, రాణి ధీర్ బాయి తన కుమారుడు జగ్మల్ రాజు కావాలని కోరుకుంది. కాని రాజ దర్బారు లోని సీనియర్ సభికులు పెద్ద కొడుకైన ప్రతాప్‌నే తమ రాజుగా చేసుకోవటానికి ఇష్టపడ్డారు. వారి కోరికే నెగ్గింది.1567-1568లో చిత్తోర్‌గఢ్ ముట్టడి తరువాత మేవార్ యొక్క సారవంతమైన తూర్పు బిల్లను మొఘలుల వశమైంది. అయితే, ఆరావళి ప్రాంతాలో అదవులతో కూడిన కొండ రాజ్యం ఇప్పటికీ రాణా నియంత్రణ లోనే ఉంది. మొఘల్ చక్రవర్తి అక్బర్ మేవార్ ద్వారా గుజరాత్‌కు స్థిరమైన మార్గం ఒకటి ఉండాలని అనుకున్నాడు; 1572 లో ప్రతాప్ సింగ్ రాజు (రానా) అవుతుండగా, అక్బర్ ఈ ప్రాంతంలోని అనేక ఇతర రాజ్‌పుత్ర నాయకుల మాదిరిగానే రాణా కూడా తనకు సామంతుడుగా ఉండాలని కోరుతూ అనేక రాయబారాలు పంపించాడు. అక్బర్‌కు లొంగడానికి రాణా నిరాకరించడంతో, యుద్ధం అనివార్యమైంది. హల్దీఘాటీ యుద్ధం జరిగిన ప్రదేశం రాజస్థాన్‌లోని ఆధునిక రాజ్‌సమంద్, గోగుండా సమీపంలోని హల్దిఘాటి వద్ద ఒక ఇరుకైన కనుమ దారి. మహారాణా ప్రతాప్ సుమారు 3000 అశ్వికదళాలు, 400 మంది భిల్ విలుకాళ్ళను మోహరించాడు. మొఘలు సేనలకు అందర్‌కు చెందిన మాన్ సింగ్ నాయకత్వం వహించాడు, అతని వెంట 5000–10,000 మంది సైనికులున్నారు. అరు గంటలకు పైగా జరిగిన భీకర యుద్ధం తరువాత, మహారాణా గాయపడ్డాడు. మొఘలు అతన్ని పట్టుకోలేకపోయారు. అతను కొండల్లోకి తప్పించుకోగలిగాడు. మహారాణా ప్రతాప్‌ను లేదా ఉదయపూర్‌లోని అతని దగ్గరి కుటుంబ సభ్యులను పట్టుకోలేక పోవడంతో, హల్దిఘాటి విజయం మొఘలులకు నిరర్థకమైంది. సామ్రాజ్యం దృష్టి వాయవ్య దిశగా మారిన వెంటనే, ప్రతాప్ సన్నిహితుల అజ్ఞాతం లోంచి వచ్చి పశ్చిమ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. బెంగాల్, బీహార్లలో తిరుగుబాట్లు, మిర్జా హకీమ్ పంజాబ్లోకి చొచ్చుకు రావడం మొదలైన వాటి వల్ల 1579 తరువాత మేవార్ పై మొగలుల ఒత్తిడి సడలింది. 1582 లో మహారాణా ప్రతాప్, దావర్ వద్ద ఉన్న మొగలు స్థావరంపై దాడి చేసి అక్రమించాడు. ఇది మేవార్‌లోని మొత్తం 36 మొఘల్ సైనిక కేంద్రాల మూసివేతకు దారితీసింది. ఈ ఓటమి తరువాత, అక్బర్ మేవార్‌పై తన సైనిక చర్యలను ఆపాడు. దావర్

విజయం మహారాణా ప్రతాప్ కీర్తి కిరీటంలోఇక కలికి తురాయి. జేమ్స్ టాడ్ దీనిని "మారథాన్ ఆఫ్ మేవార్"గా అభివర్ణించాడు.1585 లో, అక్బర్ లాహోర్‌కు వెళ్లి, తిరువాతి పన్నెండు సంవత్సరాలు అక్కడే ఉండి, వాయవ్యం లోని పరిస్థితిని పర్యవేక్షించాడు. ఈ కాలంలో మేవార్‌పై పెద్ద మొఘల్ దండయాత్ర ఏదీ జరగలేదు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొన్న ప్రతాప్, కుంభాల్‌గఢ్, ఉదయపూర్, గోగుందలతో సహా పశ్చిమ మేవార్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఈ కాలంలో, అతను అధునిక డుంగర్ పూర్ సమీపంలో చావండ్ అనే కొత్త రాజధానిని కూడా నిర్మించాడు. ఒక కథనం ప్రకారం, 1597 జనవరి 19 న చావండ్ వద్ద వేటకు వెళ్ళినపుడు ప్రమాదంలో గాయపడి రాణా ప్రతాప్ మరణించాడు. అప్పటికి అతడికి 56 సంవత్సరాల వయస్సు. అతని తరువాత అతని పెద్ద కుమారుడు మొదటి అమర్ సింగ్ రాజయ్యాడు.

నాగోబా జాతర సందడి

ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఆదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరల్లో ఒకటైన నాగోబా జాతరకు మెస్రం వంశస్థులు అంతా సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం అట్టహాసంగా అలయ ప్రారంభోత్సవ పూజలు ఇప్పటికీ ప్రారంభించారు. అదివాసీల ఆరాధ్య దేవుడు నాగోబాకు మెస్రం వంశస్థులు అలయ ప్రారంభోత్సవ పూజలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన మెస్రం వంశస్థుల సమక్షంలో పుష్యమి అమావాస్య రోజున నాగోబా దేవుడికి మహాపూజలతో జాతరం ప్రారంభం కానుంది. సర్వజాతిని పూజించడమే ఈ జాతర ప్రత్యేకత. పుష్యమి అమావాస్య రోజున తమ ఆరాధ్య దైవమైన నాగోబా పురివిప్పి నాట్యమాడుతాడని గిరిజనుల నమ్మకం. పాలు తాగి తమని ఆశీర్వదిస్తారని విశ్వాసం.ఏజెన్సీలో నాగోబా జాతర సందడి మొదలైంది. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి ఏటా పుష్యమాసంలో ఈ జాతర కోలాహలం కనిపిస్తుంది. ఇప్పటికే కెస్లాపూర్‌లో నాగోబా జాతర కోసం గంగాజలం యాత్ర ప్రారంభమైంది. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. నాగోబా దేవత మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం. మహాపూజ కోసం నిర్వహించే గంగాజలం తీసుకువచ్చేందుకు రావాలంటూ మెస్రం వంశస్థులు గ్రామంలో ప్రచారం చేస్తూ, రథంలో తిరుగుతూ వారం రోజులు అహ్వానిస్తారు. పుష్యమాసం అమావస్య రోజున గంగాజలంతో నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సమ్మక్క సారలమ్మల తరువాత రాష్ట్రంలోనే పెద్దదైన నాగోబాకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయంగా నిలిచిపోనుంది. నాగోబా జాతరకు వచ్చే భక్తులకు, అదివాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నట్లు తెలిపారు. నాగోబా జాతర అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు పంచాయతీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిధుల విడుదలతో ఏళ్ల నాటి కల నెరవేరుతుందన్నారు. దీంతో త్వరలో ప్రారంభమయ్యే నాగోబా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జాతర సమయానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులతోపాటు మెస్రం వంశీయులకు శాశ్వతమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. జాతరలో పూర్తిగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని గిరిజన సహకార సంస్థ ద్వారా కాగితపు సంచులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కాంగ్రెస్ తో టచ్ లోకి వైసీపీ అసంతృప్తులు

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ఏపీ పై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో బలం పెంచుకోవాలని చూస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. ఒకప్పుడు30 శాతం కంటే అధిక ఓట్లతో బలంగా ఉంటే ఆ పార్టీ.. కిందకి పడిపోయింది. ఏకసంఖ్య కూడా దాటడం లేదు. దీంతో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. అయితే పక్కన ఉన్న కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేసుకుంది. దీంతో ఏపీపై పట్టు బిగించాలని చూస్తోంది. వైఎస్ షర్మిల ను కాంగ్రెస్ పార్టీలో చేర్పుంచింది. ఏపీ పగ్గాలు అందించేందుకు కసరత్తు చేస్తోంది. సరిగ్గా ఇప్పుడే ఏపీ రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మార్చాలని షర్మిల భావిస్తున్నారు. తన రాజకీయ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చూస్తున్నారు.ఏపీలో అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అధ్యర్థులను మార్చి జగన్ సంచలనాలకు కారణమవుతున్నారు. ఇప్పటివరకు మూడు జాబితాలను ప్రకటించారు. 51 మంది ఎమ్మెల్యే అధ్యర్థులను ప్రకటించారు. ఇందులో 24 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించారు. వీరిలో అళ్ల రామకృష్ణారెడ్డి. కాపు రామచంద్రారెడ్డి లాంటి కొందరు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేశారు. కొలుసు పార్థసారథి సైతం పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరనున్నారు. మలిలీపట్నం ఎంపీ అల్లభనేని పంశీ జనసేనలో చేరుతానని ప్రకటించారు.అటు టిడిపి, జనసేన కూటమి ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదు. కూటమిలోకి బిజెపి వస్తుందని అంతా భావిస్తున్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీ జనసేనతో పాటు బిజెపికి కొన్ని సీట్లు త్యాగం చేయాల్సి ఉంటుంది. అయితే అవే సీట్లు అన్నది తెలియదం లేదు. సంక్రాంతి సందర్భంగా 25 మందితో జాబితాను ప్రకటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోను సైతంవిడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నారు. కూటమి అభ్యర్థుల ప్రకటన వచ్చిన తర్వాత చాలా రకాల మార్పులు జరిగే అవకాశం ఉంది. కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీలోని అసంతృప్త నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి టచ్ లోకి వెళ్లారు. వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఉనికి చాటుకునే అవకాశాలు ఉన్నాయి. 2029 లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏపీలో క్రియాశీలకంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. అందుకే భవిష్యత్తును వెతుక్కుంటున్న చాలామంది నాయకులు కాంగ్రెస్ పార్టీని ఆశ్రయిస్తున్నారు.ఎన్నికల్లో ప్రధాన పార్టీల గెలుపోటములు కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపనున్నాయి. ఒకవేళ వైసీపీ ఓడిపోతే మాత్రం ఆ పార్టీలోనే సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చెంతకు చేరే అవకాశం ఉంది. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకున్నా.. వీలైనంతవరకు ఎక్కువ స్థానాలు దక్కించుకున్నా.. అదే సమయంలో ఏపీలో వైసిపి ఓటమి చవిచూసినా కాంగ్రెస్ పార్టీ దశ మారినట్టే. వైసీపీ నుంచి నేతలు క్యూ కడతారు. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉంటుంది. 2029 ఎన్నికల్లో విజయానికి చేరువవ్వేందుకు మార్గాన్ని సుగమం చేసుకునే ఛాన్స్ ఉంది.

నేడు విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

జగన్ తేతులమీదుగా ఆవిష్రణ కార్యక్రమం
అందరూ హాజరు కావాలని మంత్రి నాగార్జున పిలుపు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: విజయవాడలో శుక్రవారం జరిగే అంబేద్కర్ విగ్రహ విష్కరణకు రంగం సిద్ధమయ్యింది. సిఎం జగన్ చేతుల మీదుగా భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని మంత్రి మేరుగు నాగార్జున పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరణ చేస్తారు అని చెప్పారు.జాతి యావత్తూ గర్వించే ఏరియాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అంబేద్కర్ కోరుకున్న ఆశయాలను సీఎం జగన్ నెరవేర్చు తున్నారని అన్నారు. అంబేద్కర్ భావజాలం ఈ సమాజానికి ఉపయోగపడేలా చేయాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం అని అయన పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతానని చెప్పి చంద్రబాబు మోసం చేశారనే విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఎక్కడో ముళ్ల పొదల్లో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నం చేశారు అని మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.400 కోట్లతో అంబేద్కర్ విగ్రహం అవసరమా? అని చంద్రబాబు అడగటం సిగ్గుచేటని, ఐదేళ్ళు అధికారం ఉన్నా చంద్రబాబు కావాలనే అంబేద్కర్ విగ్రహం పెట్టలేదని దుయ్యబట్టారు. నేషనల్ క్రైం రిపోర్టు చూస్తే చంద్రబాబు హయాంలో దళితులపై ఎన్ని దాడులు జరిగాయో తెలుస్తుందని అన్నారు . కానీ సీఎం జగన్ పేద ప్రజలకు పునరంకితమై పని చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ చేపట్టిన సంస్థరణలకు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ విగ్రహమని సంతనూతల ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. దళితుల అత్మగౌరవం అంబేద్కర్ అని ఉద్ఘాటించారు.

టిక్కెట్ రాని నేతలపై టీడీపీ గురి

టార్గెట్ రాజ్యసభ

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: చంద్రబాబు రాజ్యసభ ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఒకవైపు సాధారణ ఎన్నికల వ్యూహాల్లో అయన బిజీగా ఉండగా? ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అందులో ఒక స్థానాన్ని దక్కించుకుంటే ఎన్నికల ముంగిట అధికార పార్టీకి గట్టి దెబ్బ కొట్టవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లో రాజ్యసభ సీటు కొట్టాలని ఐలమైన ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు ఎత్తుగడలను గమనిస్తున్న, జగన్ కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం పహిస్తున్న ముగ్గురు ఎంపీలు ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. ఇందుకు సంబంధించి మార్చిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ డిసైడ్ అయ్యింది. ఈ ముగ్గురు రాజ్యసభ సభ్యులను ఎమ్మెల్యేలు ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రతి 40 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ని ఎన్నుకోనున్నారు. అయితే ఈ లెక్క చూస్తే వైసీపీకి మూడు స్థానాలు దక్కినట్టే. కానీ ఎన్నికల ముంగిట సమీకరణలు మారుతున్నాయి. చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు జగన్ టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో వారిలో అసంతృప్తి నెలకొంది. అవకాశాలు ఉన్నవారు పక్క పార్టీలో చేరుతున్నారు. మిగతావారు సైలెంట్ అయ్యారు. సరిగ్గా ఇటువంటి సమయంలో రాజ్యసభ ఎన్నికల రావడంతో.. వీరంతా పట్టు బిగించే అవకాశాలు ఉన్నాయి.గత ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాల్లో గెలుపొందింది. టిడిపి 23 స్థానాలకే పరిమితమైంది. జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకుంది. అయితే టిడిపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. అదే సమయంలో వైసీపీ నాయకత్వాన్ని విభేదించి నలుగురు ఎమ్మెల్యేలు టిడిపి వైపు వచ్చారు. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మొత్తం ఆరు స్థానాలకు గాను.. అన్ని సీట్లు వైసిపి దక్కించుకునే ఛాన్స్ ఉంది. కానీ అనూహ్యంగా టిడిపి ఆరో స్థానానికి పోటీ పెట్టింది. టిడిపి సుంచి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలతో కలిపి సునాయాసంగా విజయం సాధిస్తామని వైసిపి భావించింది. కానీ వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో సైతం అదే రీపీట్ అవుతుందని టిడిపి భావిస్తోంది.తాజాగా జగన్ 25 మంది సిటింగ్లకు మొండి చేయి చూపారు. వారంతా టిడిపి, జనసేన వైపు చూస్తున్నారు. ఎప్పటికి టిడిపికి 23 స్థానాలు ఉన్నాయి. మరో 17 మంది ఎమ్మెల్యేలను ఆకర్షించగలిగితే ఒక రాజ్యసభ స్థానం టిడిపి దక్కించుకునే అవకాశం ఉంది. అందుకే చంద్రబాబు ప్రత్యేక వ్యూహం రూపొందిస్తున్నారు. బలమైన రాజకీయ నేపథ్యమున్న నేతను గుర్తించే పనిలో పడ్డారు. భారీగా ఖర్చు చేయడం ద్వారా రాజ్యసభ స్థానాన్ని సునాయాసంగా కైవసం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే అంత ఖర్చు పెట్టడానికి ఎవరున్నారు? అనే కసరత్తు లోలోపల జరుగుతోంది. ఒకవైపు సాధారణ ఎన్నికలకు వ్యూహాలు రూపొందిస్తూనే.. మరోవైపు రాజ్యసభ ఎన్నికలకు సందంధించి కీలక బాధ్యతలను సీనియర్లకు అప్పగించినట్లు సమాచారం. అయితే ఎవరు పోటీ చేస్తారన్న దానిపై చివరి వరకు గోప్యత పాటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

భారీగా ఉద్యోగ కోతలు తప్పవు

బాంబు పేల్చిన గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

శాన్‌ఫ్రాన్సిస్కో : గత ఏడాది టెక్ దిగ్గజాలు ఎడాపెడా లేఅఫ్‌కు తెగబరగా, కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత కొనసాగుతోంది. గూగుల్ ఇప్పటికే లేఅఫ్ ప్రకటించగా ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుందని ఏకంగా సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్ బాంబు పేల్చారు.

ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ మెమోలో ఈ ఏడాది జాబ్ కట్స్ ఉంటాయనే నంకేతాలు పంపారు. మరోవైపు కంపెనీలు పరిధారాలను తగ్గించుకునేందుకు ఏఐ సాఫ్టివేర్, ఆటోమేషన్ వైపు మళ్లుతున్న క్రమంలో కొలువుల కోతపై అందోళన నెలకొన్న నేవధ్యంలో సుందర్ పిచాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఏడాది ఉద్యోగుల కుదింపు తరహాలో ఈసారి తొలగింపులు ఉండవని, ప్రతి టీమ్‌లోనూ లేఅఫ్స్ ప్రభావం ఉండదని ఉద్యోగులకు పంపిన మెమోలో పిచాయ్ స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నామని, అందుకు అనుగుణంగా అయా రంగాల్లో పెట్టుబడులు పెడతామని పేర్కొనినారు. కాగా వాయిస్ అసిస్టెంట్ యూనిట్స్, పిక్సెల్, నెస్ట్, ఫిట్‌బిట్, యాడ్ సేల్స్ టీంకు సంబంధించిన హార్డ్‌వేర్ టీంకు చెందిన పలువురు ఉద్యోగులను తొలగించనున్నట్లు గతవారం గూగుల్ ప్రకటించిన విషయం తెలినిందే. ఆగ్‌మెంటెడ్ రియాలిటీ విభాగంలోనూ ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు టెక్ దిగ్గజం వెల్లడించింది.

వైసీపీ గద్దె దించే లక్ష్యంతో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించినా పొత్తుల పంచాయితీ వీడటం లేదు. ఇప్పటికే పిఠాపురం, అనకాపల్లి వంటి ప్రాంతాల్లో సమన్వయ సమావేశాల్లో కొట్లాటకు దారితీశాయి. తాజాగా తెనాలి సీటుపై రగడ రాజుకుంది. తెలుగుదేశం పార్టీ-జనసేన పొత్తులో భాగంగా తెనాలి సీటును మాజీ మంత్రి అలపాటి రాజేంద్రప్రసాద్‌కు కాకుండా జనసేనకు కేటాయిస్తే తామంతా మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. తెనాలి నుంచి కూటమి తరపున పోటీ చేయాలని జనసేన పిఠాని వైర్మన్ నాదెండ్ల మనోహర్ ఎప్పట్నుంచో భావిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఆయన ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారుర.రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో తెనాలి స్థానం తెనాలిలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. 'పొత్తులో భాగంగా తెనాలి సీటును జనసేనకు కేటాయిస్తే తెదేపాకు నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు.టీడీపీ-జనసేన పొత్తును స్వాగతిస్తున్నా అది టీడీపీకే దక్కాలని అలపాటి వర్గం డిమాండ్ చేస్తోంది. నాదెండ్లకు ఇవ్వాల్సి వస్తే ఇందిపెందెంట్‌గా పోటీ చేస్తానని అలపాటి చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు జనసేనలో నందర్ 2 స్థానంలో ఉన్న నాదెండ్లకు తెనాలి స్థానం కోసం ఖచ్చితంగా పవన్ పట్టుబట్టే అవకాశం ఉంది.అలపాటి రాజా మాత్రం పార్టీకి నష్టం కలిగించే పనులు చేయొద్దని బుజ్జగిస్తున్నారు. అధిష్టానం నిర్ణయం తీసుకునే వరకు వేచి ఉండాలని నచ్చి చెబుతున్నారు. మరోవైపు జనసేన నాయకులు మాత్రం నాదెండ్లకు సీటు గ్యారంటీ అని చెబుతున్నారు.

ఎవ్వరూ ఊహించని ఘోరం.. ఆ దేశాన్ని వణికిస్తున్న భూకంపాలు

టెక్టోనిక్ ఫలకలో టీలిక పస్తుదలమే. యురేషియన్ టెక్టోనిక్ ఫలకతో నిత్య సంఘర్షణ ఫలితంగా హిమాలయ పర్వత శ్రేణులు మరింత ఎత్తుకు పెరిగి, ఆ ప్రాంతంలో ఉన్న టిబెట్ రెండు ముక్కలయ్యే అవకాశం ఉన్నది. కాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ వార్షిక సమావేశంలో భూగర్భశాస్త్ర నిపుణులు భారత టెక్టోనిక్ ఫలక సంఘర్షణ ప్రభావాన్ని వివరించారు.

ఏ క్షణమైనా భారీ భూకంపం?: భారత టెక్టోనిక్ ప్లేట్ ఏటా సుమారు 5 సెంటీమీటర్లు కదులుతున్నది. దీనివల్ల హిమాలయాల వెంబడి ఒత్తిడి ఎక్కువవుతున్నది. అది పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశం లేకపోలేదని శాస్త్రవేత్తలు కొన్నేండ్లుగా హెచ్చరిస్తున్నారు. 'ఏ క్షణమైనా హిమాలయ పర్వత శ్రేణుల్లో భారీ భూకంపం సంభవించే ప్రమాదం ఇండియన్ ప్లేట్ ఏటా ఏర్పడిందంటే..: పురాతన ఖండం గోండ్వానాలో ఒక భాగం ఇది. 10 కోట్ల సంవత్సరాల క్రితం ఇతర శకలాల నుంచి భారత టెక్టోనిక్ ఫలక విడిపోయింది. ఉత్తరం వైపు కదులుతూ వచ్చింది. ప్రస్తుతం భారత ఉపఖండం, దక్షిణ ఖైనా, పశ్చిమ ఇండోనేషి యాలో కొంత భాగం వరకు విస్తరించింది. ఇది 5 కోట్ల సంవత్సరాల నుంచి యురేషియన్ ఫలకను ఢీకొంటున్నది. దాని ప్రభావంతోనే హిమాలయ శ్రేణులు ఏర్పడ్డాయి. అయితే, ప్రస్తుతం ఈ ఫలక.. యురేషియన్ ఫలక వైపు ఏటా 5 సెంటీమీటర్ల మేర కదులుతూ, దాన్ని ఢీకొంటున్నది. దాంతో హిమాలయాలు మరింత ఎత్తు పెరిగి టిబెట్ ప్రాంతం రెండుగా విడిపోయే ప్రమాదానికి దారి తీస్తున్నది.

రంగంలోకి రాజస్థానీ...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: పార్లమెంట్ ఎన్నికలకు ఇంక నోటిఫికేషన్ విడుదల కాకముందే భారతీయ జనతా పార్టీ అనేక అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే పలు రాష్ట్రాలపై ఫోకస్ పెట్టింది. దక్షిణాదిన భారతీయ జనతా పార్టీకి ప్రస్తుతం గట్టి పట్టు లేని నేపథ్యంలో ఆ రాష్ట్రాలపై దృష్టి సారించింది. దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి కర్ణాటక తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనే చెప్పుకోదగిన కేడర్ ఉంది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో ఏకంగా నాలుగు పార్లమెంటు స్థానాలను బీజెపి గెలుచుకోగలిగింది. ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో, హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఇటీవలి ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడం, కాంగ్రెస్ కు కూడా భారీగా స్థానాలు రాకపోవడంతో.. ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ఇటీవల రాష్ట్రంలో అమిత్ షా పర్యటించినప్పుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కచ్చితంగా 10 సీట్లు గెలవాలని స్పష్టం చేశారు. అయన సమావేశం కొద్ది రోజులకే తెలంగాణ రాష్ట్రం పై ఫోకస్ మరింత పెట్టారు. కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.దక్షిణ భారత దేశంలో భారతీయ జనతా పార్టీకి కీలకంగా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి అమిత్ షా కొత్త ప్రధాన కార్యదర్శిని నియమించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్ ను ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు.. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులను ఒక్క తాటి పైకి తేవడంలో చంద్రశేఖర్ విజయం సాధించారు. ముఖ్యంగా వసుంధర రాజే వర్గాన్ని సముదాయించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ లో చాలా సంవత్సరాలు పనిచేయడంతో చంద్రశేఖర్ కు రాజస్థాన్ లో మంచి పేరు ఉంది. రాజస్థాన్ ఎన్నికల్లో పోషించిన పాత్రనే తెలంగాణ రాష్ట్రంలోనూ పోషించాలని చంద్రశేఖర్ కు అమిత్ షా ఇటీవల సూచించారు. రాష్ట్రంలో పార్టీకి సంబంధించి బలాలు, బలహీనతలను కూడా వివరించారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి ఫలితాలు అయితే వచ్చాయో? అటువంటి ఫలితాలనే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ సాధించాలని చంద్రశేఖర్ కు లక్ష్యం పెట్టారు.. పైగా ఇటీవల నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో పది పార్లమెంటు స్థానాలు గెలవాలని అమిత్ షా పార్టీ నాయకులకు ఉద్బోధించారు.ఈసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బీజెపి నాయకత్వం ఉంది. ముచ్చటగా మూడోసారి కూడా తానే ప్రధానమంత్రి అవుతానని నరేంద్ర మోదీ పలు సమావేశాల్లో చెబుతున్నారు. ఆ భారాన్ని మొత్తం గత ఎన్నికల్లో మాదిరే అమిత్ షా పై వేశారు. అందుకు తగ్గట్టుగానే అమిత్ షా కూడా అడుగులు వేస్తున్నారు.. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో ఏకంగా మూడు రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాలలో తిరుగులేని మెజారిటీతో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. అయితే ఆ మధ్య తెలంగాణలోనూ ఇటువంటి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అధిష్టానం చేజేతులా నాశనం చేసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. మరి ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో పది స్థానాలు సాధించగలుగుతుందా? తెలంగాణ రాష్ట్రంలో జోరు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీని నిలువరించగలుగుతుందా? చంద్రశేఖర్ రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరిగా మ్యాజిక్ ప్రదర్శించగలుగుతారా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గ్రూపులుగా విడిపోయిన బీజెపి నాయకులను కలిపి.. ఎన్నికలకు సమాయత్తం చేసిన దానినిబట్టే బీజెపికి పార్లమెంటు ఎన్నికల్లో విజయావకాశాలు ఆధారపడి ఉంటాయని వారు అంటున్నారు..

వెయ్యిమంది బాలకృష్ణలు వచ్చినా ..
జూనియర్ ఎన్టీఆర్‌ను ఏమీ చేయలేరు

ఫ్లెక్సీల తొలగింపుపై కొడాలి నాని ఆగ్రహం

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: వెయ్యి మంది బాలకృష్ణలు, చంద్రబాబులు వచ్చినా జూనియర్ ఎన్‌టీఆర్‌ను ఏమీ చేయలేరని వైసీపి ఎంఎల్ఏ కొడాలి నాని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో ఎన్ టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్‌టీఆర్ ఫ్లెక్సీలు తొలగించాలని బాలకృష్ణ తన అనుచరులకు అదేశించడంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నటుడు, బాలయ్యపై కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ కోసం జూనియర్ ఎన్‌టీఆర్‌ను నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన వారే..వర్ధంతి చేస్తారా? అని నాని చురకలంటించ చారు. జూనియర్ ఎన్‌టీఆర్ ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన ఏమీ కాదని, బాలకృష్ణ అదేశాలతోనే ఎన్‌టీఆర్ ఫ్లెక్సీలు తొలగించారని నాని దుయ్యబట్టారు. ఎన్‌టీఆర్ ఫ్లెక్సీలు తొలగించడమనేది నీచాతినీచమైన చర్య అని మండిపడ్డారు. జైలుకుర కదలిలా అని చంద్రబాబుకు కోర్టు చెప్పిందని ఎద్దేవా చేశారు. ఎన్‌టీఆర్ అకాయలను ముందుకు తీసుకెళ్తామని నాని స్పష్టం చేశారు. తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబును ఎవరూ పట్టించుకోరని, లోకేష్‌ను సిఎం చేయాలన్నదే బాబు ఆలోచన పనిచేయదని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీల తొలగింపుపై వివాదం రాజుకున్నది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తారక్ అభిమానులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఎన్టీఆర్ సమాధి వద్ద నివాళులర్పించిన బాలకృష్ణ.. అక్కడి నుంచి తిరిగివెళ్తూ ఆ ఫ్లెక్సీలను తొలగించాలంటూ అదేశించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని తీవ్రంగా స్పందించారు. తన అల్లుడు నారా లోకేశ్ కోసం జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలను బాలయ్య తొలగిస్తున్నారని నాని అగ్రహం వ్యక్తంచేశారు. గతంలో పెద్ద ఎన్టీఆర్‌ను దించిన బాలకృష్ణ.. ఇప్పుడు తారక్ ఫ్లెక్సీల మీద పడ్డారని విమర్శించారు. బాలయ్య లాంటి వాళ్లు ఎంత మందివచ్చినా జూనియర్ ఎన్టీఆర్ వెంటుక కూడా పీకలేరని స్పష్టం చేశారు. ఫ్లెక్సీలు తొలగించడం నీచమైన చర్యగా అభివర్ణించారు. చంద్రబాబు, బాలకృష్ణలు తారక్‌ను ఏమీ చేయలేరని వెల్లడించారు.

మైన్ కారు నడిపినందుకు తల్లిదండ్రులపై కేసు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో డివైడర్ ను కారు ఢీకొట్టడంతో మైనర్ తో సహా తల్లిదండ్రులపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డు పక్కన డివైడర్ ను ఓ కియా కారు ఢీకొట్టింది. ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన వ్యాపారి కుమారుడు కారు డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కారు నడిపి యాక్సిడెంట్ చేసినట్లు తేలడంతో అతడి తల్లిదండ్రులు మీద కూడా జూబ్లీ హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రోప్ను నిర్మాణపుంగం మారడంతో అత్యధిక వేగంతో కారు నడిపి డివైడర్ ను ఢీకొట్టిన విషయం తెలిసిందే.

పవర్ ..వార్...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: తెలంగాణలో విద్యుత్ విషయంలో హైవోల్టేజ్ రాజకీయాలు జోరందుకున్నాయి. విద్యుత్ విషయంలో కేసీఆర్ సర్కార్ అంతా పైన పటారం లోన లొటారం అన్న చందంగా వ్యవహరించిందని విద్యుత్ సంస్థల సంక్షోభాన్ని దాలిపెట్టి గొప్పలకు పోయిందని రేవంత్ రెడ్డి సర్కార్ ధ్వజమెత్తింది. ఈ మేరకు విద్యుత్ రంగంపై శ్వేతపత్రాన్ని సైతం విడుదల చేసి బీఆర్ఎస్ పాలన నిర్వాకాన్ని బయటపెట్టే ప్రయత్నం చేసింది. దీంతో ఇరు పార్టీల మధ్య కరెంట్‌పై పవర్ ఫుల్ వైర్ వార్ నడిచింది. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ నగరంలో పవర్ కట్స్‌పై అధికారులు చేసిన ప్రకటన మరోసారి ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది.రాబోయే సమ్మర్ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు టీఎస్ ఎన్‌పీడీసీఎల్ నడ్ స్పేషన్ మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జనవరి 17 నుంచి ఫిబ్రవరి 10 వరకు జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో 15 నిమిషాల నుంచి 2 గంటల పాటు నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు షెడ్యూల్ వివరాలను విడుదల చేశారు.దీంతో ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య సోషల్ మీడియాలో మాటల తూటాలు పేలుతున్నాయి. కాంగ్రెస్ వస్తే పవర్ కట్ ఉంటుందని గతంలోనే కేసీఆర్ చెప్పారని బీఆర్ఎస్ మద్దతుదారులు వ్యాఖ్యలు చేస్తుంటే ఈ కామెంట్స్‌కు కాంగ్రెస్ మద్దతుదారులు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. అధికారులు విడుదల చేసిన షెడ్యూల్‌లో స్పష్టంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించేందుకే ఏరియాల వారీగా పవర్ కట్ చేస్తున్నట్లు పేర్కొన్నారని అయినా బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడుతున్నారు

ప్రచారాలల్లో పాటలే...

నెల్లూరు,యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: ఏపీ రాజకీయాల్లో పాటల పంచాయితీ పొలిటికల్ హీట్ పుట్టిస్తుంది. ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం తమ ముందున్న అన్ని అవకాశాలను అనుకూలంగా మార్చు కుంటున్నాయి టీడీపీ,వైసీపీ,జన సేన పార్టీలు. ఇటీవల ఏపీలో అన్ని వర్గాల ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. అందులో భాగంగానే పోటా పోటీగా పాటలను సిద్ధ చేసి తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో రిలీజ్ చేస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ, వైసీపీ, జన సేన పార్టీలు పాటలను సిద్ధం చేసి ఒక్కొక్కటి విడుదల చేస్తున్నాయి. మూడు పార్టీలు పోటా పోటీగా పాటలను విడుదల చేయడం వెనుక ప్రధాన కారణం తమకు దూరంగా ఉన్న వర్గాలను దగ్గరచేసుకోవడమే. ఇటీవలచన్న ,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా యూజర్స్ గా ఉన్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,ట్విట్టర్ లాంటి వాటినివక్కువగా వినియోగిస్తున్నారు. దీనితో మూడు పార్టీల నేతలు వాటిని తమ ప్రచార అస్త్రంగా మార్చుకున్నాయి. యూట్యూబ్ షెట్స్, ఇన్‌స్టా రీల్స్ లో వైరల్ చేసేందుకు శ్రద్ధ తీసుకున్నాయి. ప్రొఫెషనల్ మ్యూజిక్ డైరెక్టర్లు, లిరిసిస్ట్, యాక్టర్స్, సింగర్స్, ఎడిటర్స్, డీవోపీలతో పాటలు సిద్ధం చేసి ప్రజల్లోకి వెళ్ళేలా ప్రమోట్ చేస్తున్నాయి. వాటిలో ప్రత్యేకించి బాషా, యాస, వేషం, సంస్కృతి, అభివృద్ధి, పరిపాలన, పార్టీ విధానాలు, సంక్షేమం పేరుతో మూడు పొలిటికల్ పార్టీలు ప్రచారం లో పాటలు విడుదల చేస్తున్నాయి. అయితే ఏపీలో పొలిటికల్ పార్టీలు పాటలు సిద్ధం చేసి వాటిని తమకు అనుకూలంగా మార్చు కోవడం కొత్త అంశం కానప్పటికీ గత రెండు పర్యాయాలుగా ఎన్నికలు సమీపించే కొద్దీ పాటలు విడుదల చేస్తున్న బ్రాండ్ ఏపీ రాజకీయాల్లో పెరిగింది. గతంలో ఎన్నికల ప్రచారం కోసం ప్రజల్లోకి వెళ్ళేలా నేతల స్పీచ్‌లు, హామీలు సిద్ధం ప్రమోట్ చేస్తే ఈ మధ్య కాలంలో అందుకు బిన్నంగా స్పెషల్ సాంగ్స్ తో ప్రజల్లోకి వెళ్తున్నారు మూడు పార్టీల నేతలు.ఇ ప్పటికే టీడీపీ, జన సేన, వైసీపీ పార్టీలు పాటలు సిద్ధం చేసి మరీ తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో విడుదల చేయగా ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.పోటా పోటీగా పాటలు సిద్ధం చేయడం వెనుక ప్రధాన కారణం ఏపీలో ప్రజల్లో వచ్చిన మార్పును తమకు అనుకూ లంగా మార్చుకోవడం కోసమని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏపిలో ఈ కల్చర్ రావడం వెనుక భారీ స్ట్రాటజీ ఉందని అంటున్నారు . 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ముగిసిన తరువాత (రావాలి జగన్ కావాలి జగన్) అంటూ వైసీపీ విడుదల చేసిన పాట అప్పట్లో పొలిటికల్ సర్వీస్ సంచనలనం సృష్టించింది. ఏపీ రాజకీయాల్లో బ్రాండ్ సెట్టర్ గా జగన్ మోహన్ రెడ్డిని నిలపడంలో రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ కూడా రాజకీయాలకు దూరంగా ఉన్న చాలా మందిని దగ్గర అయ్యేలా చేసింది. ఒక దశలో రాజకీయ ప్రత్యర్థులు కూడా తమ ప్రచారంలో అలసిపోయి రావాలి జగన్ కావాలి జగన్ అనే పాటనుహమ్ చేసేలా ఉండని అసెంగ్ వింటుంటే నాకు కూడా గూస్ బమ్స్ వచ్చాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి. అదే స్థాయిలో జగన్ గెలుపు ఉండేలా ఇంపాక్ట్ క్రియేట్ చేసిన సాంగ్ ఇప్పటికీ ట్రెండ్ సెట్టర్‌గా ఉంది. నాలినుంచి నేటి వరకు 33మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. జగన్ కోసం ప్రత్యేకంగా ఐ ప్యాక్ రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ సిద్ధ చేయగా నేటికీ కూడా ప్రతి సభలో మైనర్ జగన్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.ఏపీలో సాంగ్స్ రీలీజ్ చేయడం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. గత ఎన్నికలకు కొద్ది నెలల ముందే రావాలి జగన్ కావాలి జగన్ తరహాలో మరో ప్రత్యేక సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది వైసీపీ. జగన్ కనెక్ట్ పేరుతో తమ అఫిషియల్ అకౌంట్లో (జెండాలు జత కట్టడం మా అజెండా. జనం గుండెల్లో గుది కట్టడమే జగన్ అజెండా.) (కుర్చీలో కూర్చోవడం మా అజెండా కుర్చీలో ప్రజలు కూర్చోబెట్టడం ప్రజల అజెండా) అంటూ సాంగ్ రిలీజ్ చేసింది వైసీపీ. ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పాటు 1మిలియన్ దిశగా దూసుకుపోతోంది. ఇక మరోవైపు టీడీపీ సైతం ప్రజల్లోకి వెళ్ళేలా ప్రత్యేకంగా సాంగ్స్ సిద్ధంచేస్తుంది. అందులో భాగంగానే తాము ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసేలా ఒక్కో హామీపై ఒక్కో పాటను రిలీజ్ చేస్తుంది టీడీపీ. మహా శక్తి పేరుతో మహిళల కోసం టీడీపీ అమలు చేస్తామనిచెప్పిన హామీలకు సంబంధించిన పాటను రిలీజ్ చేసింది. తెలంగాణ ఫోక్ సింగర్స్ దాన్సర్లతో కలిపి ఎన్నియాలో ఎన్నీయాలో అంటూ సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది టీడీపీ. తాము అధికారంలో వస్తె ఏ హామీలు అమలు చేస్తాము అనే అంశాలను ఇందులో ప్రస్తావించింది.జనసేనా సైతం టీడీపీ, వైసీపీలకు పోటీగా పాటను సిద్ధం చేసి తమ అఫిషియల్ అకౌంట్ లో విడుదల చేసింది జన సేన (పరశురాముడు వచ్చినాడురో చూడన్నా, ప్రజల కొరకు నిలిచినాడురో పవనన్న) అంటూ స్పెషల్ సాంగ్ రిలీజ్ చేసింది. ప్రభుత్వ వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ చేసిన పోరాటం ప్రభుత్వం స్పందించిన తీరును ప్రస్తావిస్తూ సాంగ్స్ సిద్ధం చేస్తుంది జన సేన పార్టీమొత్తానికి ఏపిలో ఎన్నికల సంగతి ఏమో కానీ పాటల పంచాయితీ అప్పుడే మొదలైంది. ప్రత్యర్థులను టార్గెట్ చేసేలా ఎవరికి వారు తమకు అనుకూలంగా పాటలు విడుదల చేస్తున్నారు చూదాలి మరి ఈ పాటలు ఏ మేరకు ఫలితాన్ని ఆయా పార్టీలకు ఇస్తాయో.



టాలీవుడ్ స్టార్ హీరో మహేష్‌బాబు కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం గుంటూరు కారం.ఈ సినిమాను తొలి రోజు నుంచి నెగెటివ్ టాక్, ట్రోల్స్ చుట్టుముడుతున్నా..కలెక్షన్ల విషయంలో మాత్రం తగ్గేదేలే అంటోంది. టాక్ మాటలా ఉన్నా సూపర్ స్టార్ మ్యానరిజానికి అభిమానులు మరోసారి ఫిదా అయిపోతున్నారు. ఇప్పటికే థియేటర్లలో దగ్గర ద్వానులు, కేకలతో హోరెత్తిస్తోన్న, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గుంటూరు కారం నెగెటివ్ టాక్‌తో సంబంధం లేకుండా అత్యంత అరుదైన ఫీట్‌ను నమోదు చేసింది.గుంటూరు కారం రూ.100 కోట్ల షేర్ రాబట్టింది. భరత్ అనే నేను, మహర్షి, సరిలేరు నీకెవ్వరు, సర్కారు వారి పాట సినిమాల తర్వాత ఈ రికార్డు సాధించిన చిత్రంగా గుంటూరు కారం నిలిచింది. దీంతో బ్యాక్ టు బ్యాక్ ఐదు సినిమాలకు రూ.100 కోట్ల షేర్ సాధించిన వన్ అండ్ ఓన్లీ టాలీవుడ్ హీరోగా రికార్డుల్లోకెక్కాడు ప్రిన్స్. గుంటూరు కారం శాటిలైట్ రైట్స్‌ను జెమినీ టీవీ దక్కించుకోగా.. పాపులర్ ఓటీటీ ఎ౯-లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను దక్కించుకుంది. గుంటూరు కారం మేకింగ్ వీడియో, మేకింగ్ స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సెట్స్‌లో మీనాక్షి చౌదరి, శ్రీలీల, మహేశ్ బాబు, త్రివిక్రమ్ అండ్ ప్రొడ్యూసర్స్ లీక్ నరదా క్షణాలకు సంబంధించిన ఫొటోలు అన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో ఎస్ థమన్ ఊరమాస్ కంపోజిషన్‌లో శ్రీలీల, మహేశ్ బాబు కాంబోలో వచ్చే హై ఓల్టేజ్ స్పెసీ హాట్ మాస్ కుర్చీని మడతపెట్టి సాంగ్ థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి.

ఓజీలో పాటపాడనున్న పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ప్రెసెంట్ పాలిటిక్స్ మీద ఆయన ఫుల్ కాన్సంట్రేట్ చేశారు. అందువల్ల, షూటింగులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆయన షూటింగ్ చేయడం లేదు గానీ... ఆయనతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలు సినిమా మీద వర్క్ చేయడం ఆపలేదు. పవన్ నటిస్తున్న క్రేజీ సినిమాల్లో 'ఓజీ' ఒకటి. దీని గురించి సంగీత దర్శకుడు తమన్ ఓ అప్డేట్ ఇచ్చారు. వన్ కళ్యాణ్ స్టార్ హీరో. ఆయన హీరో మాత్రమే కాదు... ఆయనలో ఓ సింగర్ కూడా ఉన్నారు. ఆయనతో పాట పాడించాలని తమన్ ప్లాన్ చేస్తున్నారు. 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న సినిమా 'ఓజీ'. ఆ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు. అయన మాట్లాడుతూ 'ఓజీ' స్క్రిప్ట్ లో పవన్ చేత పాడించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మేం ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం' అని చెప్పారు. పవన్ కళ్యాణ్ గనుక ఓకే అంటే... 'ఓజీ'లో ఆయన పాటను మనం వినొచ్చు. ఈ సినిమా కోసం ఆల్రెడీ తమన్ కొన్ని ట్యూన్స్ ఇచ్చారు. అందులో ఓ పాటను పుజిలో షూటింగ్ కూడా చేశారు. 'ఓజీ'లో పవన్ సరసన యంగ్ హీరోయిన్ ప్రియాంకా అరుల్ మోహన్ నటిస్తున్నారు. వాళ్ళిద్దరి పై ఆ పాట తీశారు. ఇంతకు ముందు 'తమ్ముడు' సినిమాలో 'ఏం పిల్ల మాటాడవా' పాటతో మొదలు పెడితే...అందులోనే 'తాలి చెట్టు' నుంచి 'ఖుషి' సినిమాలో 'నై ఐయ్యే బంగారు రవణమ్మ...', 'జానీ' సినిమాలో 'నువ్వు సారా తాగకు', 'రామోయి మా ఇంటికి', 'పంజా'లో 'పాపారాయుడు', 'అత్తారింటికి దారేది'లో 'కామటరాయుడు', 'అజ్ఞాతవాసి' సినిమాలో 'కొడకా కోటేశ్వర్ రావు' పాటలు పాడారు.

సలార్ 2 ప్లాన్స్.. ఆ రేంజ్ లో ఉన్నాయా?

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ మూవీ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. దేశ వ్యాప్తంగా 700 కోట్లకి పైగా కలెక్షన్స్ ని ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర వసూళ్లు చేసింది. ప్రభాస్ కెరియర్ లో బాహుబలి 2 తర్వాత చెప్పుకోదగ్గ సినిమాగా సలార్ మూవీ నిలిచింది. ఈ సినిమా లాంగ్ రన్ కలెక్షన్స్ ఎంత అనేది ఇంకా అఫీషియల్ గా కన్ఫర్మ్ చేయలేదు. అయితే నరైన ప్రమోషన్స్ లేకపోవడం వలన సలార్ వెయ్యి కోట్ల కలెక్షన్స్ ని సొంతం చేసుకోలేకపోయింది అనే మాట ధ్వానిగ్ అభిమానుల నుంచి వినిపిస్తోంది. ఇక సలార్ పార్ట్ 2 ఉంటుందనే విషయాన్ని ప్రశాంత్ నీల్ ముందు నుంచి చెబుతూ వస్తున్నారు. అలాగే మూవీ క్లైమాక్స్ లో శౌర్యంగ పర్వం అనే టైటిల్ ని కూడా ఖరారు చేశారు. ఈ సినిమాని వచ్చే ఏడాది డిసెంబర్ 25న రిలీజ్ చేస్తారంట. అంటే కరెక్ట్ గా రెండేళ్ళ తర్వాత సలార్ 2ని ప్రేక్షకుల ముందుకి తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 40 శాతం షూటింగ్ కంప్లీట్ అయ్యిందంట. ఈ ఏడాదిలోనే మిగిలిన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేయడానికి ప్రశాంత్ లీమ్ రెడీ అవుతోంది. అయితే ఈ ఏడాదిలో ప్రశాంత్ నీల్ తారక్ తో ఒక సినిమా కమిట్ అయ్యి ఉన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ లో ధారీ బడ్జెట్ తో ఈ సినిమా చేస్తున్నారు. దీనికి కథ ఇప్పటికే సిద్ధం అయ్యిందని తెలుస్తోంది. ఈ సినిమాపై కూడా ఒక స్పష్టత ఇచ్చే అవకాశం ఉందొచ్చని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. మరి సలార్, తారక్ మూవీస్ లో ఏది ముందుగా ప్రశాంత్ నీల్ కంప్లీట్ చేస్తాడు అనేది మాత్రి తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉందంట. ఇక సలార్ 2 కోసం హోంబలే ఫిలిమ్స్ ఏకంగా 250 కోట్లు ఖర్చు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతి దర్శకత్వంలో చేస్తోన్న రాజాసాబ్ మూవీ షూటింగ్ ఫినిష్ చేయాలి. మరో వైపు కల్కి 2898 ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ పై ఫోకస్ చేయాల్సి ఉంది.

హనుమానును మచ్చుకున్న బాలయ్య

ప్రశాంత్ వర్మ ఏ ముహూర్తాన పట్టుబట్టి హనుమాన్ చిత్రాన్ని జనవరి 12న విడుదల చేశాడో గానీ సినిమా విడుదలైన మరుక్షణం నుంచి ప్రపంచవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకెళుతూ మరోసారి తెలుగోడి సత్తాను వెలుగెత్తి చాటేలా చేస్తుంది. తాజాగా నటుడు బాలకృష్ణ చిత్రాన్ని వీక్షించి అభినందించారు. అద్భుతంగా ఉందంటూ చిత్రబృందాన్ని, ఆకాశానికి ఎత్తారు. సినిమాను చూసిన వారు ఆకాశానికెత్తెస్తూ.. నటుల యాక్టింగ్‌కు, దర్శకుని ప్రతిభకు చేతులెత్తి నమస్కారం స్తున్నారు. ఈ చిత్రాన్ని చూసి బాలీవుడ్ నేర్చుకోవాల్సింది చాలా ఉందంటున్నారు. టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా నటించిన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ హనుమాన్ తొలి తెలుగు సూపర్ హీరో సినిమాగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన హనుమాన్ నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా హనుమాన్ స్పెషల్ స్క్రీనింగ్‌కు బాలకృష్ణ హాజరయ్యారు. అద్భుతమైన సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ వర్మపై ప్రశంసలు కురిపించారు బాలకృష్ణ. ఈ సందర్భంగా బాలకృష్ణ, ప్రశాంత్ వర్మ, నిర్మాత నిరంజన్ రెడ్డి దిగిన ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా అందించిన మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. హాలీవుడ్ స్థాయిలో డిజైన్ చేసిన విజువల్స్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి. టాలీవుడ్ తో పాటుగా బాలీవుడ్ లో, ఓవర్సీస్ లలో బాహుబలి, బీట్ చేస్తూ రికార్డు కలెక్షన్లు కొల్లగొట్టి ట్రేడ్ పండితులను సైతం ఆశ్చర్య పరుస్తుంది. రిలీజైన నాలుగు రోజుల్లో 100 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి బొర బానిపించింది. తాజాగా ఈ సినిమాను కన్నడ స్టార్ హీరోలు శివరాజ్ కుమార్, రిషబ్ షెట్టి, ధనుంజయ.. తమిళ ఇండస్ట్రీ నుంచి రాధిక, శరత్ కుమార్.. బాలీవుడ్ నుంచి మాధవన్, వివేక్ అగ్నిహోత్రి.. మళయాళ పరిశ్రమ నుంచి ఉన్ని ముకుందన్.. టాలీవుడ్ నుంచి బాలకృష్ణ, రవితేజ, రామ్ పోతినేని, మంచు విష్ణు, నారా రోహిత్, గోపీచంద్,ఆర్జీవీ, సాయిధరమ్ తేజ్, నాని, వరుణ్ తేజ్, రాఘవేంద్రరావు వంటి హీరోలు, దర్శకులు చిత్రయూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. బాలకృష్ణ ప్రత్యేకంగా షో వేయించుకుని మరి సినిమా తిలకించి ప్రశాంత్ వర్మను పొగడ్తల్లో ముంచెత్తారు. ఇక విదేశాల్లో సైతం ఈ సినిమా రికార్డు కలెక్షన్లను రాబడుతున్నది. ఉత్తర అమెరికాలో 3 మిలియన్ల డాలర్ల వసూళ్లను దాటింది. అక్కడ మొదటి వారాంతంలో ఆర్ఆర్ఆర్, బాహుబలి, సలార్ రికార్డులను దాటేయడం విశేషం. అమెరికాలో లాంగ్‌రన్‌లో ఈ చిత్రం 5 మిలియన్ డాలర్ల వసూళ్లను దాటొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం అనూహ్య వసూళ్లతో సంక్రాంతి విజేతగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతీయ తొలి ఒరిజినల్ సూపర్ హీరో ఫిల్మ్‌గా 'హనుమాన్'కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. రాబోవు రోజుల్లో ఈ సినిమాకు మరిన్ని థియేటర్‌లు అందుబాటులోకి రానున్నాయని సమాచారం.



వరలక్ష్మి క్యారెక్టర్స్.. అలా అనుకుంటే పొరపాటే

సీనియర్ నటుడు శరత్ కుమార్ వారసురాలిగా వరలక్ష్మి శరత్ కుమార్ సౌత్ ఇండస్ట్రీలో దూసుకుపోతోంది. పాజిటివ్ నెగిటివ్ రోల్స్ అని తేడా లేకుండా మంచి కంటెంట్ ఉన్న క్యారెక్టర్స్ సెలెక్ట్ చేసుకుంటున్న విధానం కెరీర్ కు మరింత బూస్ట్ ఇస్తోంది. సినిమా సినిమాకు అమె క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ముఖ్యంగా తెలుగు ఇండస్ట్రీలోనే ఇప్పుడు అంతమికి చాలా మంచి అవకాశాలు వస్తున్నాయి. అమె నటించిన ఏదో ఒక సినిమా సంక్రాంతి టైంలో రావడమే కాకుండా మంచి సక్సెస్ కూడా అవుతున్నాయి. అంతేకాకుండా ఆ సినిమాలలో అమె క్యారెక్టర్ ఎక్కువగా చనిపోతూ ఉండడం ఒక ఆశ్చర్యకరమైన విషయం. ఇది అనుకోకుండా జరిగే పరిణామమే అయినప్పటికీ కూడా ఇండస్ట్రీలో ఆ సెంటిమెంట్ అలా హైలైట్ అవుతోంది. వరలక్ష్మీ శరత్ కుమార్ మొదట తమిళంలో హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. అయితే హీరోయిన్ గా అమెకు పెద్దగా గుర్తింపు రాకపోవడంతో అమ్మరు ఆ తర్వాత విలన్ క్యారెక్టర్స్ తో మంచి క్రేజ్ అందుకుంది. అమె కెరీర్ ను మలుపు తిప్పింది మాత్రం విజయ్ సర్కార్ సినిమానే. అందులో పవర్ఫుల్ విలన్ గా అమె కేవలం తన లుక్స్ తోనే అదరగొట్టేసింది. ఇక తర్వాత తెలుగులో క్రాక్ సినిమా అమెకు మరింత పేరు తెచ్చింది. అనంతరం వీర సింహారెడ్డి లో హీరో చెల్లెలిగా కూడా నెగిటివ్ షేడ్స్ లో మరింత హైలెట్ అయ్యింది. ఇక రీసెంట్ గా వచ్చిన హనుమాన్ సినిమాలో కూడా హీరోకు సోదరి పాత్రలో కనిపించింది. అయితే ఈ మూడు సినిమాలు సంక్రాంతికి రాగా అన్నింటిలోనూ అమె క్యారెక్టర్స్ అన్నీ కూడా కథలో చనిపోతాయి. ఇక వరలక్ష్మి చనిపోయే క్యారెక్టర్స్ ఇస్తే సక్సెస్ అవుతాయి అనుకుంటే పొరపాటే. ఒక విధంగా సినిమా కంటెంట్ కూడా క్లిక్ అయింది కాబట్టి అమె చేసిన పాత్రలకు కూడా మరింత బలం వచ్చింది. ఇక వరలక్ష్మి అయితే రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్లో క్యారెక్టర్స్ ఉంటే వెంటనే రిజెక్ట్ చేస్తోంది. కొన్ని చిన్న సినిమాలలో కూడా అమె చేసిన పాత్రలు అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. అల్లరి నరేష్ నాంది సినిమాకు చాలా తక్కువ పారితోషికం తీసుకుని లాయర్ గా కనిపించింది. ఆ విధానం నటనపై అమెకు ఉన్న మక్కువను తెలియజేస్తోంది. అలాగే సమంత యశోద సినిమా, సందీప్ కిషన్ మైఖేల్ సినిమాలలో కూడా అమె పాత్రలకు మంచి గుర్తింపు లభించింది. రీసెంట్ గా వచ్చిన కోటబొమ్మాళిలో కూడా వరలక్ష్మి మంచి పాత్రలోనే కనిపించింది. ఇక ప్రస్తుతం అమె కథానాయకగా శబరి అనే ఒక సినిమా చేస్తోంది. మరి అ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

భూకంపాలను తట్టుకునేలా అయోధ్య

అలయ నిర్మాణంలో ఆధునిక సాంకేతికత

వెయ్యేళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేల నిర్మాణం

అయోధ్య : అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమ తేదీ సమీపిస్తున్న కొద్దీ.. అలయ నిర్మాణ విశేషాల కోసం చాలా మంది వెతుకుతున్నారు. ఎలాంటి భూకంపం, వరదలు వచ్చినా వెయ్యేళ్లపాటు తట్టుకునేలా అలయ డిజైన్ జరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. వారు అయోధ్యను ఒక ఇంజినీరింగ్ అద్భుతమని అభివర్ణిస్తున్నారు. కేవలం ఆధ్యాత్మిక స్థలంగానే కాకుండా గుది నిర్మాణంలో ఎంతో సైన్స్ దాగి ఉందని అంటున్నారు. రామమందిరాన్ని టాటా, ఎల్ అండ్ టీ కంపెనీలు నిర్మించాయి. గుడి నిర్మాణ ప్రక్రియలో అధునాతన టెక్నాలజీని వినియోగించాయి. సంప్రదాయ నాగర శైలి వాస్తు శిల్పం నుంచి ప్రేరణ పొంది రూపొందించిన 360 స్తంభాల అలయంలో ఉన్నాయి. వాటిని పూర్తిగా రాయితో మలిచారు. ఎక్కడా ఇనుము, ఉక్కు, సిమెంట్ మిశ్రమాలను వాడలేదు. వీటితోపాటు రాయికి జవితకాలం ఎక్కువ, భూకంపాలు వచ్చిన తట్టుకోగలిగే సామర్థ్యం రాయికి ఉంటుందని అధికారులు తెలిపారు. తొలుత ధారీ గొయ్యి తీసి.. దాన్ని 56 పొరల కాంక్రీట్ కాంక్రీట్‌తో గట్టిపరిచారు. దీంతో పునాది మరింత పటిష్టంగా మారింది. పునాదులు వేసే దగ్గరి నుంచి పిల్లర్లు నిలబెట్టే వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. బయట ఉష్ణోగ్రతల ప్రభావం పునాదుల్లో ఫిల్ చేసే కాంక్రీట్ మిశ్రమంపై పడకుండా రాతిపూత మాత్రమే పనులు చేసేవారు. అలయ నిర్మాణానికి 150 మంది ఇంజినీర్లు, వేల సంఖ్యలో కార్మికులు రేయింబవళ్లు కష్టపడ్డారు. 6.5 తీవ్రతతో భూకంపాలు వచ్చినా తట్టుకునే సామర్థ్యం అలయానికి ఉంది. నేపాల్ నుంచి అయోధ్య వరకు భూకంప తీవ్రతను కొలిచే నిపుణుల బృందం రిపోర్టునిచ్చింది. ఇంజినీర్లు కొన్ని దశాబ్దాలుగా అలయ పరిసరాల్లో నమోదవుతున్న వర్షపాతం రికార్డులను పరిశీలించి భవిష్యత్తులో వరదలు వచ్చినా రామమందిరంపై ప్రభావం పడకుండా డిజైన్ చేశారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

శుక్రవారం 19-01- 2024

ఎక్సెల్‌ను ఢీ కొట్టిన టాటా ఏస్ వాహనం.. ఒకరు మృతి

హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: హుస్నాబాద్ మండల పరిధిలో తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చిగురుమామిడి మండలం దొమ్మన పల్లి గ్రామానికి చెందిన మేడపల్లి కొమరమల్లు(52) ఉదయం పూట దావి వద్దకు వెళ్లి వ్యవసాయ పనులు చూసుకుని తిరిగి ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో బావి దగ్గర నుంచి రోడ్డు ఎక్కుతుండగా హుస్నాబాద్ నుండి దొమ్మనపల్లి వైపు వెళ్తున్న టాటా ఏస్ అతివేగంగా ఎక్సెల్‌ను ఢీ కొట్టి.. కొంత దూరం వరకు లాక్కెళ్ళి చెట్టును ఢీకొట్టగా కొమర మల్లు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదానికి టాటా ఏస్ అతివేగమే కారణమని స్థానికులు చెబుతున్నారు.

హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా ఉంది

కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా ఉందంటూ కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లను పనుల పేరుతో నస్పెన్షన్‌ల పేరుతో వేధించింది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పుడు మళ్లీ అత్మీయ సమ్మేళనాల పేరుతొ రాజకీయాలకు తెరలేపితే మిమ్మల్ని ఎవరూ నమ్మరు కేటీఆర్ అంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటరిచ్చారు. 10 సంవత్సరాల మీ పాలనలో సర్పంచ్‌లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నది నిజం కాదా? అని కేటీఆర్‌ను మంత్రి ప్రశ్నించారు.మీ హయాంలో సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.1100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 20 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మంగళవారం సిరిసిల్లలోని బీఆర్ఎస్ ఆఫీస్‌లో నిర్వహించిన జిల్లా సర్పంచుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కరోనా కారణంగా సర్పంచులకు బిల్లులు చెల్లించకే పోయాం. వాటిని ఈ సర్కారు ఇస్తుందని ఆశిస్తున్నాం. లేదంటే మీ తరపున గొంతు విప్పుదానికి నేను సిద్ధంగా ఉంటా అని అన్నారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. కాగా సర్పంచుల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. తమ హయాంలో 1,858 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, కొత్తగా 9,355 గ్రామ పంచాయతీ సెక్రటరీలను నియమించారని తెలిపారు. అలాగే స్థానిక సంస్థల అభివృద్ధి కోసం సూతనంగా అడిషనల్ కలెక్టర్ పోస్టును కూడా సృష్టించామని చెప్పుకొచ్చారు. దీనికి మంత్రి పొన్నం ఘాటుగా స్పందించారు. అధికారంలో ఉందగా నిర్లక్ష్యంగా, అహంకారపూరితంగా వ్యవహరించి ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

రీజినల్ రింగ్‌రోడ్డులో కదలిక

సిఎం రేవంత్ తాజా ఆదేశాతో ఊపు కొలిక్కి రానున్న భూసేకరణ అంశం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు పనులపై మళ్లీ కదలిక వచ్చింది. దీనికి సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో ఇక పనులు ముందుకు రానున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను మూడు నెలల్లో పూర్తి చేయాలని సిఎం తాజాగా సూచించారు. అధ్వరుసలన్నీ అధిగమించి, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఔటర్ రింగ్ రోడ్డు అవతల నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ కొంతకాలంగా పెండింగ్‌లో పడింది. ఈ రోడ్డు నిర్మాణంతో తెలంగాణలో రవాణా వ్యవస్థ మరింత మెరుగు పడనుంది. ఇప్పటికే ఓఆర్ఆర్‌తో అనేక విధాలుగా రవాణా అందుబాటులోకి వచ్చి దూరాభారం తగ్గింది. అలాగే రీజినల్ రింగ్‌రోడ్డుతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు దూరం తగ్గడంతో పాటు, హైదరాబాద్‌పై రవాణా భారం కూడా తగ్గనుంది. భారత్ మాల పరియోజన ఫేజ్‌వన్‌లో రీజనల్ రింగ్ రోడ్డు 158.645 కిలోమీటర్ల మేరకు తలపెట్టారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు తెలంగాణ నగం వాటా నిధులు భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు 1935.35 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉందగా.. ఇప్పటి వరకు 1459.28 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. గత ప్రభుత్వం సహాయ నిరాకరణ ధోరణి కారణంగా తొమ్మిది నెలలుగా ఈ ప్రాజెక్టు భూసేకరణలో ఎటువంటి పురోగతి లేదు. నేషనల్ హైవే అథారిటీతో తలెత్తిన చిక్కుముడులను పరిష్కరించే ప్రయత్నం జరగలేదు. దీంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రీజనల్ రింగ్ రోడ్డుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధిని వేగవంతం చేసేందుకు తెలంగాణను మూడు క్షన్లర్లుగా విభజించేందుకు ప్రభుత్వం నర్ణయమైంది.

అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ తెలంగాణ, జిటర్ రింగ్ రోడ్డు చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డు వరకు సెమి అర్బన్ క్లస్టర్, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి పదేపదే ఈ విషయాన్ని తమ ప్రాధాన్యతగా చెప్పారు. ఇందులో భాగంగా రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవశ్యాన్ని సిఎం అధికారులతో చర్చించారు. ఈ రహదారి పూర్తయితే రవాణా సదుపాయాలతో సెమి అర్బన్ జోన్లో కొత్త పరిశ్రమలు రావటంతో పాటు అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అంటున్నారు. నిలిచిపోయిన భూసేకరణను రాబోయే 3 నెలలలో పూర్తి చేయాలని, భూసేకరణతో పాటే ఆర్ఆర్ఆర్ (పనులకు బెంధర్ల పిలవాలని అధికారులను సిఎం తాజాగా ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తదుపరి భూసేకరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు అర్థికంగా ఎంత భారమైనా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే ఏ కార్యానైనా నిర్వహించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ఈ క్రమంలో రీజినల్ రింగ్‌రోడ్డుతో రాష్ట్ర ముఖ స్వరూపం మారనుంది.

కుల మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న బీజేపీ

ప్రజల ముద్దతు బీఆర్ఎస్ పార్టికే ఉంది.

కేసీఆర్ ను ఓడించేందుకు జాతీయ పార్టీలు ఒకటిగా పని చేశాయి.

ఆరు గ్యారంటీలు అమలు చేయలేక బెదిరింపులకు దిగుతున్న కాంగ్రెస్

పోలీస్ స్టేషన్ కొత్త కాదు, పోరాటం కొత్త కాదు.

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

గజ్వేల్ యదార్థవాది ప్రతినిధి: గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ మండలాలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభలో మాజీ ఎఫ్ డీ సి ఛైర్మన్ పంటేరు ప్రతాపరెడ్డి అధ్వర్యంలో కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ ను ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు పని చేశాయని కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని అయినా కూడా ప్రతి కార్యకర్త ఎంతో అద్భుతంగా పని చేసి కేసీఆర్ గెలుపు కోసం కృషి చేశారు. కేసీఆర్ పై 154 నామినేషన్ల వేసి విత్ డ్రా తర్వాత 47 మిగిలాయి నాలుగు మిషన్ల ఏర్పాటుతో కొందరు తికమక పడ్డారని అయినా 45 వేల మెజారిటీతో మూడోసారి గెలుపు అందించారు. గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని అన్నారు. డిసెంబర్ 9 న రుణమాఫీ 4 వేలకు పెంచన్న, కరెంట్ బిల్లు కట్టొద్దు రైతు బంధు పెంచతాం వద్దకు 500 బోనస్, నిరుద్యోగ భృతి అన్నరు ఇప్పుడు చేతులు ఎత్తేస్తున్నరని అయన విమర్శించారు. బిజెపి దేశంలో కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పప్పం గదుపుకోవాలని చూస్తోంది ఇందుకు నిదర్శనమే అయోధ్య రామయ్యను ఎత్తుకున్నారు. ఈ దేశం అదానీ అంబానీ చేతుల్లో ఉందని అదాని అవినీతి వెనుక ప్రధాని మోదీ ఉన్నరని ఈ ఇద్దరి చేతుల్లో 500 కంపెనీలు ఉన్నయని రాహుల్ గాంధీ అంటుకు సాయంత్రం రేవంత్ అదాని కలిసి హగ్ ఇచుకుంటరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటరు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో మీకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు మనకు అద్భుతమైన విజయం అందిస్తారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ 17సీట్లను గెలిచి ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని హరీశ్ రావు అన్నారు. అంతకు ముందు నియోజక వర్గ నాయకులు మాట్లాడుతూ సీట్లు తగ్గతాయి కానీ మన పార్టీ ఏ గెలుస్తుంది అనుకున్నాం కానీ ప్రజల్లో ఇంత వ్యతిరేకత ఉంది అని గమనించలేక పోయాం అన్నారు ప్రజల్లో వచ్చిన ఈ మార్పుకు కొంతమంది నాయకులే అని మనం ఇప్పటికైనా గుర్తించి సరైన విధంగా మన పార్టీ నాయకుల్లో మార్పు రావాలని కిందిస్థాయి నాయకుని తో పాటు జెనల సమస్యలు గుర్తించి వాటికి అనుగుణంగా గల్లి స్థాయి నాయకులకు గుర్తింపు వచ్చేలా కొన్ని పద్ధతులు తీసుకురావలన్నారు ప్రతిదీ ఆన్ లైన్ విధానం లో నడుస్తున్నందున స్థానిక సర్పంచ్ కూడా మన పార్టీ పథకాల అమలులో తగిన గుర్తింపు కానీ అవసరం గాని లేకపోవడం తో కూడా మన పార్టీకి కొన్ని నష్టాలను చవి చూసింది అన్నారు గత మన ప్రభుత్వం చేసిన అనేకమైన మంచి పనులు చాలామట్టుకు అధికారుల చేతులమీదుగా కొనసాగినందున జవాబు దారి తనం లోపించి మన కోసం మనం గట్టిగ చెప్పుకోలేని పరిస్థితి ఉండేదని అవేదన వ్యక్తం చేసారు నాయకులు. ఇప్పటికైనా అందరిని కలుపుకుపోయి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గాని స్థానిక సంస్థల ఎన్నికల్లో గాని బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ముఖ్య నాయకులతో పాటు అందరూ కష్టపడాలన్నారు. అలా కాకుండా కష్టపడేది ఒకరు పదవులు అనుభవించేది ఒకరు అన్న చందంగా వెళ్తే అది మన అందరికి చాలా నష్టం అని బల్లగుద్ది మరి అసహనం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ ఎమ్మెల్యే యాదవ రెడ్డి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మదుపు భూమ్ రెడ్డి దిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఎంపీటీసీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నియోజకవర్గ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘంపల్కాడు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా పేరేచర్ల శ్రీనివాస్ ఏకగ్రీవం

నరసరావుపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, భరోసా కల్పించేందుకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం పనిచేస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేదవరపు రంగనాయకులు స్పష్టం చేశారు. గురువారం నరసరావుపేట పట్టణంలోని ఎల్.బి. మార్కెట్ వద్ద గల పిల్లి నాగన్న సత్రం నందు పల్నాడు జిల్లా కస్సిసర్ పిల్లి యజ్ఞ నారాయణ అధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం యొక్కప్రత్యేకత, విధి విధానాలు, కర్తవ్యాలపై చర్చించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి హాజరైన జర్నలిస్టుల మధ్య ప్రశాంత వాతావరణంలో సూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ తెలుగు సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులుగా పేరేచర్ల శ్రీనివాస్, కార్యదర్శిగా జి.ప్రేమ్ సాగర్, కోశాధికారిగా ఎస్.వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా పిల్లి యజ్ఞ నారాయణ, క్రియాశీలక కార్యదర్శిగా హనుమంతా చారి, ఉపాధ్యక్షులుగా కె.నాగేశ్వర రావు, జి.సుందర రాజు (లీగల్ అడ్వైజర్), పల్నాడు హనుమంతరావు, సంయుక్త కార్యదర్శులుగా ఎమ్.సునీల్ కుమార్, సూదేపల్లి కోటేశ్వర రావు, ప్రచార కార్యదర్శిగా జి.సాంబశివ రావు, గౌరవ సలహాదారులుగా ఎస్.రాంప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా అర్.వెంకటేశ్వర్లు నాయక్, బి.హనుమంతరావు, షేక్ వలి, టి.వెంకటేష్, సుధీర్ బాబు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షులు మేదవరపు రంగనాయకులు మాట్లాడుతూ కార్యవర్గ సమావేశం నందు పల్నాడు జిల్లా లోని అన్ని ప్రాంతాల నుండి వివిధ మీడియా ఛానెల్స్, వార్తా పత్రికలలోను పనిచేయుచున్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు సంఘ ఆశయములకు పాటుపడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటూ, వారికి ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయసహకారాలు అందించాలని సూచించారు. జర్నలిస్టుల ఐక్యతకు, సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నికకు కృషి చేసిన కస్సిసర్ యజ్ఞ నారాయణ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రైతులకు ఎరువులు సిద్ధం చేయండి

పంటలకు అనుగుణంగా స్టాక్ చేర్చాలి

గ్రామస్థాయి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 18: రైతులకు కావలసినటువంటి అన్ని రకాల ఎరువులను సిద్ధంగా పెట్టడమే కాకుండా, గ్రామస్థాయి వరకు చేర్చే ప్రణాళికతో సంసిద్ధంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో, అగ్రికల్చర్ సంచాలకులు బి. గోపి, ఏం.డి మార్క్‌ఫెడ్ సి.హెచ్. సత్యనారాయణ, ఏం.డి అగ్రోస్ కె.రాములు , ఏం.డి టెస్ కాట్ ఎన్. మురిళిధర్ , ఇతర డిపార్టుమెంట్ అధికారులు ఎరువుల కంపెనీలతో యాసంగి ఎరువుల లభ్యత మరియు సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నోడల్ ఏజెన్సీ, ఎరువుల కంపెనీల తో చర్చించి సిద్ధం చేయమని ఆదేశించారు.

అంచనా ప్రకారం రైతుల అవసరాల మేరకు, ఎరువులను ముందస్తుగానే గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ నుండి లారీ డ్రైవర్ల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాలోని రెండు ప్రాంతాలలో ఎరువుల సరఫరాలో జాప్యం పై స్పందిస్తూ జిల్లా అధికారులను సకాలంలో కావలిసిన ఎరువులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రాంతాల వారీగా, పంటల వారీగా, పంట దశల వారీగా ఎరువుల అవసరాలను ముందస్తుగానే గుర్తించి, అవసరం మేరకు ఎరువులను అంచనా వేసుకుని గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో వుంచవలసిందిగా అధికారులను నిర్దేశించారు. దీనిపై రైతులు ఎటువంటి అందోళన గురి కావాల్సిన అవసరం లేదని కావాల్సిన ఎరువుల నిల్వలు ఉన్నయని తెలిపినారు. పాత రుణాల బకాయిల గురించి సమీక్షించారు, ఈ సమీక్షలో మొండి బకాయిలు మరియు నాన్ అగ్రికల్చర్ రుణాలను తీర్చని వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలను నియమాల ప్రకారం అమోదించాలని ఆదేశించారు. నిజామాబాద్ పర్యటనలో రైతులు ఇచ్చిన వినతి పత్రాలు పై సానుకులముగా స్పందించి ఫాక్స్ లో నిధంనలకు విరుధముగా తీసుకున్న రుణాల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏం.డి టెస్ కాట్ ని ఆదేశించారు. అలాగే ఫాక్స్ సంఘాలని బలోపేతం చేయాలని సూచించారు. వారం రోజులలో రుణాలను తీర్చని వారి పై, రుణాల రికవరీ చేయని అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.